జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ    శనివారం 25 జూలై 2026    సంపుటి : 01    సంచిక :192    పేజీలు : 12    వెల : 3/-    PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: తొలి ఏకాదశి, తొలుతేరుపు అదనధ సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 3:15 । చంద్రాస్తమయం: 2:35 తిథి: శుద్ధ ఏకాదశి ఉ. 11:41 వరకు, తదుపరి ద్వాదశి నక్షత్రం: అనురాధ ఉ. 5:54 వరకు, తదుపరి జ్యేష్ఠ యోగం: బ్రహ్మం రా. 11:04 వరకు, తదుపరి ఇంద్రం కరణం: భద్ర ఉ. 11:41 వరకు, తదుపరి బవ రా. 12:40 వరకు, తదుపరి బాలువ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com



## లద్దాఖ్, కశ్మీర్‌లో చైనా అక్రమ ప్రాజెక్టులపై భారత్ సీరియస్

- పాక్ సింధు జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో చైనా ఆక్రమణలపై భారత్ ఆగ్రహం
- సరిహద్దుల్లో శాంతితోనే ద్వైపాక్షిక సంబంధాలు బలపడుతాయని ప్రకటన
- సింధు జలాల ఒప్పందం అమలుపైనా కీలక వ్యాఖ్యలు



## లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు
# కేంద్ర కేబినెట్ ఆమోదం

- జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లపై చర్చ
- 2024 ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టంలో కీలక సవరణలకు సిద్ధం
- దోషులకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశాలు



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?

- స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం
- నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
- నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం

# భవిష్యత్తులో పిల్లలే ఆస్తి

- వారు ప్రయోజకులైతే ఊహించని ఫలితాలు
- పిల్లలు పుడితే భారం కాదు ఆదాయంగా మార్చేశాం
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం డబ్బులు జమ చేస్తున్నాం
- మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- "ఆర్థిక అసమానతలు తగ్గించాలని ధ్యేయంగా పెట్టుకున్నాం



**అమరావతి**

మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాలతో రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు వచ్చి తీరతాయన్న విశ్వాసం బలపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. మెగా ౹ాపీ ఒక అద్భుతమైన కార్యక్రమమన్న ఆయన ఇవాళ తానూ ఓ విద్యార్థిలా, టీచర్‌లా, మెంటార్‌లా మారే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం - మిగతా3లో



## రూ.1,264 కోట్ల ప్రాజెక్టుకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

- బళ్లారి-గుంతకల్లు మధ్య రెండు కొత్త రైల్వే లైన్లు
- కొత్తగా మూడో, నాలుగో లైన్లు
- బళ్లారి-గుంతకల్లు మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.1,264 కోట్లతో 46 కిలోమీటర్ల మేర నూతన మార్గాల నిర్మాణం
- ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు ప్రయోజనం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య రైల్వే అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కర్ణాటకలోని బళ్లారి, ఏపీలోని గుంతకల్లు (అనంతపురం జిల్లా) జంక్షన్ల మధ్య అదనంగా రెండు కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం (క్యాబినెట్) ఆమోద ముద్ర వేసినట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. ప్రస్తుతం బళ్లారి - గుంతకల్లు మార్గంలో రైళ్ల రాకపోకల- మిగతా3లో

## పార్వతీపురానికి కుంకీ ఏనుగుల
# తరలింపు

- మంగళగిరి వద్ద స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన పవన్ కళ్యాణ్



**రంపచోడవరం**

పార్వతీపురం మన్యం జిల్లాలో మానవ--ఏనుగు సంఘర్షణల నివారణ చర్యలను బలోపేతం చేసే దిశగా పలమనేరు ముసలమడుగు ఏనుగుల శిబిరం నుంచి గుచ్చిమి ఏనుగుల శిబిరానికి తరలిస్తున్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. గజరాజులకు మార్గమధ్యంలో పూలు చల్లి స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి, వాటికి స్వయంగా ఆహారం అందజేశారు. అనంతరం - మిగతా3లో



## విద్యార్థులను హెచ్చరించే ధైర్యమా?

- యూనివర్సిటీలపై రాహుల్ ఫైర్
- విద్యార్థులను హెచ్చరించడానికి విశ్వవిద్యాలయాలకు ఎంత ధైర్యమని రాహుల్ ప్రశ్న
- ఇది ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నమని వెల్లడి

## ఎర్రచందనం మాఫియా మూలాలకు
# చెక్ పెట్టాలి

- డ్రోన్, ఆధునిక సాంకేతికతతో నిఘా పెంచాలి'
- రెండేళ్లలో 35.6 మెట్రిక్ టన్నులు స్వాధీనం
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి
- అటవీశాఖ సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. డ్రోన్‌లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిఘాను పటిష్టం చేయాలని, జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని ఆయన వారికి సూచించారు. గత రెండేళ్లలో 506 కేసులు నమోదు చేయగా, 1,239 మందిని అరెస్టు చేశామని, 35.6 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. ఈ అక్రమ రవాణా సిండికేట్ల వెనుక ఉన్న సూత్రధారులు, ఆర్థిక సహాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. రాష్ట్రంలో ఎర్రచందనం అక్రమ రవాణాను తుడిచిపెట్టే లక్ష్యంతో అటవీశాఖ పని చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారుల్ని ఆదేశించారు. డ్రోన్ పరిజ్ఞానం, అత్యాధునిక సాంకేతికత వినియోగించుకుంటూ నిఘా పటిష్టం చేయాలని మంగళగిరి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో సూచించారు. గడచిన రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. గత రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ - మిగతా3లో

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు

- జులై 20 నిరసనకారులను గుర్తించే వేటలో పోలీసులు
- రంగంలోకి అదనపు బలగాలు
- హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా, ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి పోలీసు ప్రయత్నాలు
- అనుమానితుల కదలికలను గుర్తించేందుకు సన్నాహాలు
- రంగంలోకి అదనపు బలగాలు



# పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

- విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కూటమి లక్ష్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు
- ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుండా తల్లి వందనం పథకంతో ఆర్థిక సహాయం
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం అని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం న్యూ ఆర్.ఆర్.పేట 57వ డివిజన్ పరిధిలోని కేర్ అండ్ షేర్ ఎలిమెంటరీ స్కూల్ ,దేవినేని వెంకటరమణ హై స్కూల్ లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ విద్యా, విజ్ఞాన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించిన చైర్మన్ రమణారావు విద్యార్థులతో మమేకమై వారు రూపొందించిన ప్రాజెక్టులు, నమూనాలు, వాటి విశేషాలను అడిగి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. అనంతరం దేవినేని వెంకటరమణ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్మాణ దశలో ఉన్న భవనానికి అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని రమణారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. విద్యా రంగం బలోపేతమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఏ ఒక్క విద్యార్థి నాణ్యమైన విద్యకు దూరం కాకూడదని తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం



జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని , ప్రతీ కుటుంబంలో విద్య పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేర్ అండ్ షేర్ హెడ్ మాస్టర్ లత దేవినేని వెంకటరమణ మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ నాంచారయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

**మెగా పేరెంట్--టీచర్ మీటింగ్--4.0లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా**






**రాయచోటి జూలై 24 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని రాయచోటి టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు.రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (మార్కెట్ ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన) మెగా పేరెంట్--టీచర్ మీటింగ్--4.0 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన పురోగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యా నాణ్యతను మరింత మెరుగు పరచడమే మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పిల్లల చదువు, హాజరు, హోంవర్క్, క్రమశిక్షణపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహిస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక బోధన, డిజిటల్ విద్య, ఎల్ ఈ ఏపీ యాప్ వంటి సంస్కరణలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరగడం ఈ మార్పులకు నిదర్శనమని అన్నారు.పేద కుటుంబాల విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.10,129 కోట్లను 42 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేసి 67 లక్షలకు పైగా విద్యార్థులకు లబ్ధి చేకూర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాయచోటి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 360 మంది విద్యార్థుల్లో సుమారు 300 మందికి రూ.45 లక్షల మేర 'తల్లికి వందనం' పథకం ప్రయోజనం అందిందని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా, చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, హాజరు మెరుగుపడుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అలాగే రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి గాజుల ఖాదర్ బాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో రాయచోటి నియోజకవర్గంలో విద్య, రహదారులు, తాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలు వేగంగా జరుగుతున్నాయని ప్రశంసించారు. అలాగే నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూత అందిస్తూ మంత్రి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి

-రైతుల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలి

-రాయచోటిలో రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం.ఏ పి రైతు సంఘం.

**రాయచోటి జూలై 24 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం రాయచోటి తహసీల్దార్ కార్యాలయం పక్కనగల అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, రైతుల సమస్యలపై ముఖాముఖి చర్చించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఎంతో వ్యయప్రయాసల తో సాగు చేసిన పంటలు చేతికిరాక తీవ్రనష్టాలు చవిచూశామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపు 20 రోజులు గడిచినా జిల్లాలో సరైన వర్షాలు కురవకపోవడంతో సాగు పనులు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. వర్షాలు వస్తాయనే ఆశతో చెనిక్కాయ విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు, వరినారుకోసం వడ్లుకూడా కొనుగోలుచేసి ఉంచినప్పటికి వర్షాభావం కారణంగా నారుమడులు పోయలేక తీవ్రఆందోళనలో ఉన్నామని చెప్పారు.రైతుల సమస్యలు విన్న అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వాలు దేశానికి అన్నంపెట్టే రైతులపట్ల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలను అరికట్టాలంటే వెంటనే రైతులు తీసుకున్న



రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయాలని, బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర వ్యవసాయ అవసరాలను 90 శాతం సబ్సిడీతో అందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం సలహాదారు రామాంజనేయులు, రైతులు రామచంద్రారెడ్డి, వెంకట మల్లప్ప నాయుడు, జయరాం నాయుడుజయరాం రెడ్డి మల్లేష్ నాయుడుగిరిపెద్దిరాయుడు రఘురామప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మత్స్యకారులకు మెరైన్ బోట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చేయూత

-- తుమ్మల రామస్వామి బాబు



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** యు. కొత్తపల్లి మండలంలోని మత్స్యకారుల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మత్స్యకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో మత్స్యకారుల అభ్యున్నతికి అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని, మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఆయన అండగా ఉంటారని తుమ్మల రామస్వామి బాబు స్పష్టం చేశారు. మత్స్యకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా అర్హులైన మత్స్యకారులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించడంతో పాటు, సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో అర్హతను బట్టి 50 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యు. కొత్తపల్లి మండలంలోని సముద్రంలో వేట చేసే మత్స్యకారులకు ఆధునిక మెరైన్ బోట్ల ఏర్పాటు కోసం ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అనంతరం అర్హులైన మత్స్యకారులకు బోట్ ఇంజన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పైమాన్ కమిటీ సభ్యులు ఒదురి కిషోర్, పాడా పిడి శివరాం ప్రసాద్, యు. కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రావు అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మత్స్యకారులు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయమే బలం

: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి






**బేతంచర్ల:జూలై 24(ప్రజా జ్యోతి)**విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బేతంచర్ల సమీపంలోని గోరుమానుకొండ ఎం.జే.పీ.ఏ.పీ. బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత కేవలం పాఠశాలలదే కాకుండా తల్లిదండ్రులదీ సమానంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై నిరంతర పర్యవేక్షణతో పాటు వారి ఆసక్తులు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ బోధన, మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌లు విద్యార్థుల విద్యా పురోగతిని సమీక్షించేందుకు, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి తల్లిదండ్రి పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని కోరిన ఆయన, విద్యే వ్యక్తిగత ప్రగతికి, సమాజాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో ఫజల్ రహిమాన్ , ఎస్సై రమేష్ బాబు , మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్నలక్ష్మి , భీమేశ్వర్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి , అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, నేనావత్ రవీంద్ర నాయక్ కౌన్సిలర్లు రామాంజనేయులు, రాంగోపాల్, రామనాథం, వారాల రాముడు లొడ్డ రామమద్దయ్య, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజనవాడ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్




**బేతంచర్ల, జూలై 24,(ప్రజా జ్యోతి)** స్థానిక బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హరిజనవాడ)లో శుక్రవారం మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ డి. హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల చదువు, క్రమశిక్షణ, ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.హరిజనవాడ జెడ్పీహెచ్ఎస్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి, పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు నగర పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆయనను ఘనంగా సత్కరించింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**-- నీట్ విద్యార్థులపై లాఠీచార్జ్, కాంగ్రెస్ నాయకులపై దాడులను ఖండిస్తూ నిరసన**

**బనగానపల్లె:జులై=24 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం లోని ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌ను, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీపై పోలీసులు జరిపిన దాడిని, అసెంబ్లీ ఇన్‌చార్జ్ గూటంబాలు యాదవ్‌ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల ఆఫీస్ నందు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గూటం బాలు యాదవ్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల్లో 156 పరీక్షా పత్రాల లీకేజీలు జరగడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఘటనలకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.1997లో ఒడిశాలో పేపర్ లీక్ ఘటనపై అప్పటి ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా ధర్మేంద్ర ప్రధాన్ స్వయంగా రోడ్డెక్కి నిరసన చేసి పోలీసుల లాఠీచార్జ్‌కు గురయ్యారని, కానీ నేడు అదే పేపర్ లీక్‌లపై ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఎక్కించడం బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.ఢిల్లీలో నీట్ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో పారదర్శకత, న్యాయం కోరిన విద్యార్థులకు సమాధానం చెప్పాల్సింది పోయి లాఠీలతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. "విద్యార్థులపై కారిన ప్రతి రక్తపు బొట్టుకు బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. విద్యార్థులను కొట్టడం కాదు, వారి భవిష్యత్తును కాపాడే నిర్ణయాలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.గాంధీ కుటుంబానికి లాఠీ దెబ్బలు, రక్తపు చుక్కలు కొత్త కాదని బాలు యాదవ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని, లాఠీ దెబ్బలు, దాడులతో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.అలాగే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై జరిగిన పోలీసుల దాడిని, విజయవాడ ఆంధ్రరత్న భవన్పై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్‌పై జరిగిన దాడిని కూడా ఖండిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం దుర్మార్గమని, ఇటువంటి చర్యలతో కాంగ్రెస్ పార్టీని భయపెట్టలేరని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ నాయకులు ఈ ఘటనలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని, "ఇదే పరిస్థితి మీ పిల్లలకు ఎదురైతే కూడా ఇలాగే మౌనంగా ఉంటారా?" అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రుడు పాపన్న చల్లా మోహన్ నాగేషు సుబ్బరాయుడు మధు నాగేశ్వర్ రెడ్డి సత్యం రామనాయుడు భాష గోవిందు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలకు ఆర్ఎస్ ఫౌండేషన్ చేయూత



**గోపవరం జులై 24 ప్రజా జ్యోతి న్యూస్.........** గోపవరం మండలం శీలం వారి పల్లి గ్రామం లో ప్రాథమిక పాఠశాల మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం పురస్కరించు కొని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్ఎస్ ఫౌండేషన్ వారు భోజన ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఆర్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుగుంట రవిశంకర్ తెలిపారు.అలాగే విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అతిథి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ప్రభుత్వం విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఎంతో సహకారం అందిస్తుందని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది చదువుతున్న అందరి పిల్లలకు తల్లికి వందనం జమ చేసి ఆదుకుంటున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలకు వెన్నుతన్నుగా నిలిచి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ గన్నవరం కాలనీలో ఘనంగా మెగా పేరెంట్ మీటింగ్ నిర్వహణ

**విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల--తల్లిదండ్రుల సమన్వయం కీలకం**



**ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి ):** ఎటపాక మండలం గన్నవరం కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాల లో గురువారం మెగా పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ పి. మోహన్‌రావు, ఉపాధ్యాయురాలు సుస్మిత, స్థానిక పోస్టుమాస్టర్ చిలుకూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు శాతం పెంపు, నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రుల పాత్ర, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల--తల్లిదండ్రుల సమన్వయం అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధికి సంబంధించి పలు విలువైన సూచనలు చేశారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నీట్ పేపర్ లీకేజ్ లపై ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం అమానుషం ఎఐఎస్ ఎఫ్




**బనగానపల్లె:జులై=24 ప్రజాజ్యోతి** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రనాథ్ వెంటనే రాజీనామా చేయాలి ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జ్ను ఖండిస్తూ బనగానపల్లెలో రాస్తారోకో ఎఐఎనస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ గురించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రనాథ్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని విద్యార్థులు శాంతియుతంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు యువకులు నిరుద్యోగులపై పోలీసులు పాసవికంగా లాఠీ చార్జ్ చేయడం దారుణమని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజ్ కారణంగా ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని. తమ భవిష్యత్తు కోసం పారదర్శకమైన పరీక్షల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అక్రమంగా లాఠీ ఛార్జ్ చేసి గాయపరచడం అత్యంత హేమమైన చర్య అని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని లక్షలాదిమంది కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలతో భవిష్యత్తుతో ఆడుకుంటున్న నెట్ పేపర్ లీకేజీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరుద్యోగుల గొంతుల ను లాఠీలతో పోలీసుల నిర్బంధ లతో అణచివేయాలని చూస్తే సహించేదే లేదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి బాధ్యులపై చర్యలు తీసుకోకపో విద్యార్థులకు సరైన న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థుల్లోకాన్ని ఏకం చేసి దేశవ్యాప్తంగా పోరాటాలను మరింత వ్యక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బనగానపల్లె మండల అధ్యక్షుడు నాయకులు నవీన్ మధు ఫణీంద్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చేపల చెరువు ను తనిఖీ చేసిన : మెడికల్ ఆఫీసర్



**గోపవరం జులై 24 ప్రజా జ్యోతి న్యూస్.....**బద్వేల్ మండలం చింతలచెరువు పరిధిలోని శంకరాపురం చేపల చెరువు దుర్వాసన ఉండడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది అని గ్రామస్తులు జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి గారికి ఫిర్యాదు చేయడమైనది, తక్షణమే ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సిబ్బంది శంకరాపురం గ్రామము మరియు చేపల చెరువుల యొక్క ప్రాంతాన్ని సందర్శించడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పెరిగే ప్రాంతము నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఈ చేపల చెరువు లో నిర్జీవ శరీర భాగాలను వేయడం కానీ నీటి కలుషితం చేయడం వల్ల ప్రజారోగ్యానికి హాని కలిగించడం జరిగితే తగిన చర్యలు తీసుకొనుబడున ని పేర్కొనడమైనది. శంకరాపురం గ్రామం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటు వంటి డెంగు మలేరియా చికెన్ గున్యా వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించడం అయినది అదేవిధంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను గురించి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు వివరంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లినిక్ స్టాఫ్ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అఖిబాను,గంగాభవాని, ఆశ కార్యకర్తలు బాలరాణి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు 'లోకేష్' ఆత్మీయ భరోసా

**"మీ కుటుంబాలకు ఏ కష్టమొచ్చినా నేనున్నా!"**

**గోదావరి ప్రమాద మృతుల కుటుంబాలతో భేటీ**

**బాధితులతో కలిసి అల్పాహారం**

**ఇప్పటికే టీడీపీ తరపున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం**



**ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పోలవరం జిల్లా పర్యటన సందర్భంగా ఇటీవల ఎటపాక మండలం గొల్లగూడెం సమీపంలోని గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆదివాసీ కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. రంపచోడవరంలో బాధిత కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం స్వీకరించి ఆత్మీయంగా ధైర్యం చెప్పారు.

**ఆప్యాయ పలకరింపు.. ధైర్యం చెప్పిన మంత్రి**

గోదావరి ప్రమాదంలో మృతి చెందిన ఊకె సుశీల, తుర్రం భారతి, బాసిబోయిన బాలరాజు, ఊకె రమేష్ కుటుంబ సభ్యులతో మంత్రి లోకేష్ మాట్లాడారు. బాధితుల పక్కనే కూర్చుని వారి ఆవేదనను ఓపికగా విన్న ఆయన, "జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం. అధైర్యపడొద్దు.. మీ కుటుంబాలకు వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా ఉంటాను" అంటూ భరోసా కల్పించారు.

**ప్రభుత్వం నుండి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ**

ప్రమాదం జరిగిన వెంటనే తెలుగుదేశం పార్టీ తరపున మృతుల కుటుంబాలకు ఇప్పటికే రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబాల పిల్లల విద్య, భవిష్యత్ అవసరాల్లో కూడా ప్రభుత్వం, పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**భావోద్వేగానికి గురైన బాధిత కుటుంబాలు**

మంత్రి హోదాలో ఉన్నప్పటికీ స్వయంగా వచ్చి తమతో కలిసి కూర్చుని అల్పాహారం చేసి, తమ బాధను పంచుకోవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని బాధిత కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. తమలాంటి పేద ఆదివాసీ కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ చూపిన ఆప్యాయతను జీవితాంతం మరిచిపోలేమని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలే బుద్ధి చెప్తారు

**గుర్రంపాటి రమణారెడ్డి హెచ్చరిక**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 24 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ విభాగ కార్యదర్శి గుర్రంపాటి రమణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యం ఇస్తోందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు, నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ, మహిళలను సైతం వేధింపులకు గురిచేయడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అయినప్పటికీ, ప్రస్తుత పాలకులు ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. నిత్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం, తిరిగి బాధితులపైనే అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా ఈ పాలన సాగుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా విమర్శలను ప్రజాస్వామ్య దృక్పథంతో స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయం ప్రజలదేనని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని గుర్రంపాటి రమణారెడ్డి స్పష్టం చేశారు.

## మండల పరిషత్ పాఠశాల లో నిర్వహించిన మెగా పిటియంల లోపాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :జులై=24 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం 4.0 ( తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపుపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పితాని.



**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 24.** పెనుగొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రమాదవశాత్తు జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటనలో గాయపడిన బాధితులకు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అండగా నిలిచారు.ఈ సంఘటనలో గాయపడిన పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన వంట మనిషి కంకిపాటి మంగాదేవి పెనుగొండకు చెందిన విద్యార్థిని చింతల నాగలక్ష్మిని తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే పితాని బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## చక్కటి విద్యా బోధనతో మంచి ఫలితాలు.



**ముత్తుకూరు, జూలై 24 (ప్రజా జ్యోతి)** చక్కటి విద్యా బోధనతో మంచి ఫలితాలు సాధిస్తున్నామని కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సరళ అన్నారు. శుక్రవారం హై స్కూల్ నందు మెగా తల్లిదండ్రుల టీచర్ సమావేశాన్ని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమక్షంలో నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హై స్కూల్ నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నతమైన చదువులకు వెళ్లిన అంశం పట్ల విద్యార్థుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. గ్రామస్తుల సహకారంతో స్కూలు అభ్యున్నతికి పనిచేస్తున్నామని హెచ్ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దినేదేవరపాడు లో మేగా పేరెంట్స్ మీటింగ్ 4.0 లో పాల్గొన్న నాయి బ్రాహ్మణస్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్



**నంద్యాల కర్నూల్ :జులై=24 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ మాట్లాడుతూలి:- ప్రభుత్వములి తల్లికి వందనం పథకం డబ్బు జమ: ?13,000 తల్లి ఖాతాలో జమ చేయడం జరిగిందని అదేవిధంగా ఈ నెల 30వ తేదీన రెండో విడత అమౌంట్ జమ అవుతుందని పాఠశాల అభివృద్ధికి ?2,000 ఈ డబ్బును స్కూల్ లో మరుగుదొడ్లు, తాగునీరు, ఫ్యాన్లు, క్లాస్ రూమ్ రిపేర్లకు ఎలా ఖర్చు చేస్తారో తల్లిదండ్రులకు వివరించడం పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాలపై సూచనలు తీసుకోవడం విద్యార్థుల చదువు పనితీరు హాజరు 75% కంటే తక్కువ ఉంటే డబ్బు రాదని, పరీక్షల్లో పిల్లల మార్కులు, బలహీనతలు చర్చిస్తూ

**డ్రాపౌట్:** స్కూల్ మానేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు విద్యార్థుల భద్రత స్కూల్ బస్సు, క్యాంపస్ భద్రత ప్రభుత్వ కొత్త పథకాలు విద్యకు సంబంధించిన ఇతర స్కీమ్ ల గురించి వివరించడం జరిగిందిఅనంతరం డైరెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ,మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు గురించి ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు మంచి నాణ్యత మైన, పౌష్టికాహారం అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది

# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**



**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం.జూలై 24.** కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నదని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరులోని డీఎస్ రాజు పాలిటెక్నిక్ కళాశాల, ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని, ఉపాధ్యాయులు--తల్లిదండ్రు ల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే మెగా పేరెంట్--టీచర్ సమావేశాల ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే పితాని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిందని గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు అధికారులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరిచిన ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు “తల్లికి వందనం” పథకం ద్వారా ఒకే కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నా వారందరికీ ఆర్థిక సాయం వారి ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులు లేకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.విద్య ద్వారానే భావితరాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు మారుతాయని, రాష్ట్రాభివృద్ధికి విద్యే బలమైన పునాది అని ఎమ్మెల్యే పితాని పేర్కొన్నారు. విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తూ మెగా పేరెంట్--టీచర్ సమావేశాల నిర్వహణకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ బిడ్డ చదువుకూ, భరోసా ఇస్తున్న కూటమి ప్రభుత్వం





## రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 24.** కుటుంబంలోని ప్రతి బిడ్డ చదువుకూ కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తూ చరిత్ర సృష్టించినదని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు బి ఆర్ ఎం వి జడ్ పి ఉన్నత పాఠశాల, దొడ్డిపట్ల జడ్ పి ఉన్నత పాఠశాలల్లో మెగా శుక్రవారం జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయు డు పాలకొల్లు బి ఆర్ ఎం వి జడ్ పి ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 67 లక్షల 47 వేల 110 మంది విద్యార్థులకు, 10 వేల 120 కోట్ల రూపాయలను వారి తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ ఏడాది నుంచి 47, 555 మంది గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని అంగన్వాడీ కార్యకర్తల పిల్లలకు తల్లికి వందనం అమలు చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ, మేనమామగా అమ్మ ఒడి ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అమలుచేసిన జగన్ మిగిలిన పిల్లలను రోడ్డున పడేసారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది నుంచే, తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13 వేలు చొప్పున అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం అందరు విద్యార్థులకు అమలు చెయ్యటంతో బడి మానేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరుతున్నారన్నారు. గొడ్డల పార్టీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం, కక్షలు, వేధింపులతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే, అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంలో, నాణ్యమైన సన్న బియ్యంతో పాటు, పౌష్టికాహారాన్ని పిల్లలకు అందిస్తున్నామన్నారు.గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టును భర్తీ చేయకపోయినా, నేడు 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసామని మంత్రి నిమ్మల తెలిపారు.డీఎస్సీ ద్వారా 2 లక్షల టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబు దేనని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడున్న ఉపాధ్యాయులలో 80 శాతం చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు వేసిన డీఎస్సీలో ఎంపికైన వారేనన్నారు. మొదటి తరగతి నుంచి, ఇంటర్మీడియట్ వరకు సర్వేపల్లి రాధాకృష్ణ పేరున ఉచిత స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఈ సమావేశం లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం



**చింతూరు జూలై 24 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా, చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ పిల్లల విద్యా ప్రగతి, హాజరు, పరీక్షల ఫలితాలు, క్రమశిక్షణ, ఉన్నత విద్య పై అధ్యాపకులతో చర్చించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు--అధ్యాపకుల మధ్య సమన్వయం ఎంతో అవసర మని తెలిపారు. మెగా పీటీఎం ద్వారా విద్యార్థుల అభ్యాస స్థాయిని తల్లిదండ్రులు తెలుసుకొని, వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కళాశాల విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల బోధనా విధానం, విద్యార్థుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి కళాశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు లు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 24** చింతకొమ్మదిన్నె మండల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నాణ్యమైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి వారి పురోగతిని పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచేలా ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాఠశాలల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, పదో తరగతి ఫలితాల మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలు, సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి: టీజీపీ ఈఈ ఎం. మురళీకృష్ణ

గ్రామాల్లో చాటింపు వేయించాలని నీటి సంఘాల అధ్యక్షులకు ఆదేశం



**నంద్యాల రుద్రవరం. ప్రజాజ్యోతి:జులై=24** తెలుగుగంగ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఈ ఏడాది రైతులు వరి సాగు చేయవద్దని, ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని టీజీపీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. మురళీకృష్ణ సూచించారు. ఆయన ఆధ్వర్యంలో టీజీపీ డివిజన్ కార్యాలయం లో వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఎల్-నినో ప్రభావం ఉన్నందున నీటి రాక తగ్గిపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తెలుగుగంగ కాలువ కింద రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయంగా జొన్న, కొర్ర, సజ్జ, కంది వంటి ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాలని నీటి సంఘాల ప్రతినిధులకు సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు నష్టపోకుండా ముందస్తుగా వరి వేయకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కీలక సమాచారాన్ని రైతులందరికీ చేరవేసేలా నీటి సంఘాల అధ్యక్షులు వారి వారి గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు వేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తెలుగు గంగ అధికారులు సాగునీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కమిటీల పక్రీయ ఎంపిక డిప్యూటి సి,ఎం పవన్ కళ్యాణ్




**నంద్యాల:జులై=24 ప్రజాజ్యోతి** జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా, గత నెల 29వ తేదీ నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీల ద్వారా, పార్టీలో వివిధ స్థాయిల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన 36 వేలకుపైగా జనసేన శ్రేణుల నుంచి అందిన దరఖాస్తుల పరిశీలన, కమిటీల ఎంపిక ప్రక్రియను జనసేన పార్టీ అధ్యక్షులు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. జనసేన నాయకులు, సాధక్స్, జనసైనికులు, వీరమహిళల నుండి వారిలోని నాయకత్వ సామర్థ్యం, పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవ, రాజకీయ అనుభవం దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కమిటీలలో స్థానం కల్పించనున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాలకు సంబంధించిన కమిటీలను ఖరారు చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ మిగతా నియోజకవర్గాలలో కూడా స్వీయ పర్యవేక్షణలో ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కమిటీల నియామకం పూర్తి చేయనున్నారు.

## 26 తేదీన అఖిల భారత యాదవ మహా సంఘం సభను జయప్రదం చేయండి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్. పాలకొండ దేవస్థానం చైర్మన్

**బుర్రి రెడ్డయ్య యాదవ్ ప్రజాజ్యోతి చెన్నూరు జూలై 24** ఈనెల 26 తేదీ ఆదివారం కడప నగరంలోని పాత రిమ్స్ ఆవరణంలో గల బీసీ భవనంలో అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లాల యాదవ ప్రజాప్రతినిధులు, యాదవ్ కుల పెద్దలు, సంఘం నాయకులు, జిల్లాలోని యాదవులందరూ పాల్గొనాలని అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశము నందు యాదవుల అభివృద్ధి, యాదవులకు సంబంధించిన సమస్యలపై చర్చించడం జరుగుతుందని, అదేవిధంగా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్, జిల్లాలోని ప్రజాప్రతినిధులు కుల పెద్దలు అందరు పాల్గొన్నారు, ఆదివారం 26వ తేదీ పాత బస్టాండ్ నుంచి బీసీ భవనం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని ఇందులో యువత పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు అనంతరం సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని యాదవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి

**తల్లిదండ్రులు కు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలి: జయన్నచ**





**గుంతకల్లు జులై 24 (ప్రజా జ్యోతి):** మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 4.0 కార్యక్రమం శుక్రవారం కురుగుంట అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.విజయలక్ష్మి నిర్వహించా రు. కళాశాల ప్రిన్సిపల్ ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణానికి చెందిన యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ముఖ్య అతిథిగా మరియు అడ్వకేట్ పద్మ మరియు రిటైర్డ్ అధ్యాపకులు శ్రీనివాస చౌదరి హాజరయ్యా రు. కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది అతిథుల కు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమ శిక్షణ మరియు నైతిక విలు వలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయో జకులు కావాలని, మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి, ఉపాధ్యాయులుకు, పాఠశా లకు మంచి పేరు తీసుకురా వాలని తెలిపారు. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచు కొని నూతన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కు మంచి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థు ల సమగ్ర అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూనే ఉంది దీనిని ఉపయోగించు కుని ముందుకు వెళ్ళాలని తెలిపారు.అడ్వకేట్ పద్మ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి డ్రగ్స్,మత్తు పదార్థాలు కు దూరంగా చెడు అలవాట్లు వ్యసనా లకు బానిస కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవ డానికి నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చా రు. చౌదరి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ తో చదివి ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు కావాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కు ఆటల పోటీలు నిర్వహిం చారు చివర్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమా లతో అలరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి ఎస్ 6 టూ వీలర్ టెక్నికల్ ట్రైనింగ్ మొదటి రోజు విజయవంతం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** శ్రీ సాయి దుర్గ పెట్రోల్ అండ్ డీజిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్, పాతపట్నం ఆధ్వర్యంలో జూలై 24, 25, 26 తేదీలలో నిర్వహిస్తున్న బీఎ6 టూ వీలర్ టెక్నికల్ ట్రైనింగ్ తొలి రోజు అత్యంత విజయవంతంగా జరిగింది.ఈ శిక్షణలో 50 మంది మెకానిక్ సోదరులు ఉత్సాహంగా పాల్గొని ఆధునిక బీఎ6 వాహనాలపై విలువైన సాంకేతిక అవగాహనను పొందారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు దాయనేని ధర్మ , ఉపాధ్యక్షులు కోటిపల్లి మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ , అలాగే క్యాస్ట్రాల్ ఆయిల్స్ మరియు ఫ్యూయల్ ఆయిల్స్ ప్రతినిధులకు మా సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ మూడు రోజుల శిక్షణను పూర్తి చేసిన ప్రతి మెకానిక్‌కు సర్టిఫికేట్ కూడా అందజేయబడుతుంది. ఇది ప్రతి మెకానిక్ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే అవకాశం.మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి మెకానిక్ సోదరునికి హృదయపూర్వక అభినందనలు. మిగిలిన రెండు రోజుల శిక్షణలో కూడా అందరూ సమయానికి హాజరై ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.మన ఐక్యతే మన బలం... శిక్షణే మన అభివృద్ధికి మార్గం... జై మెకానిక్. శ్రీ సాయి దుర్గ పెట్రోల్ అండ్ డీజిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్, పాతపట్నం.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**-పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు-**






**బుట్టాయగూడెం జూలై 24(ప్రజాజ్యోతి):-**ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే 4.0 కార్యక్రమం మండలంలోని అంతర్వేదిగూడెం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల విద్యా ప్రగతి,పాఠశాలల్లో అమలవుతున్న విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమిష్టిగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి పరుస్తోందని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి బాబూరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, కూటమి నాయకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 600 మంది కార్యకర్తలు, కీలక నేతలు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక

**ఎమ్మిగనూరు, జులై 24(ప్రజాజ్యోతి ):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అరాచకాలు, కుట్ర రాజకీయాలు, ప్రజావ్యతిరేక విధానాల పట్ల విసుగు చెందిన నాయకులు, కార్యకర్తలు... అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఈరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 6 గ్రామాలకు చెందిన దాదాపు 600 మంది వైసీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు మరియు వివిధ హోదాల్లో పనిచేసిన నాయకులు వైసీపీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో ఘనంగా చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు, కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసమే ఈ భారీ చేరికలకు కారణమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.






**తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రముఖులు:**
వేముగోడు గ్రామం నుండి బండపల్లి పెద్ద హనుమంతు, చిన్న హనుమంతు గార్లతో పాటు 20 కుటుంబాలు, మైనార్టీ నాయకులు షంషుద్దీన్, అక్బర్ వలి గార్లతో పాటు 8 కుటుంబాలు. గోనెగండ్ల లక్ష్మీపేట నుండి కె. శ్రీనివాసులు, కె. మనీష్ కుమార్ తో పాటు 18 కుటుంబాలు.కోటేకల్ పంచాయతీ -- బోడుబండ గ్రామం నుండి వైసీపీ ఉపసర్పంచ్ అబ్బిలి నాగరాజు, కురువ చిన్నకొత్తిలి లింగన్న, కురువ రఘు తో పాటు 15 కుటుంబాలు.బనవాసి ఫారం నుండి బి. నర్సన్న, బి. ఈరమ్మ తో పాటు 8 కుటుంబాలు. గార్లదిన్నె గ్రామం నుండి పాలాక్షి రెడ్డి నరసింహులు ఆధ్వర్యంలో 16 కుటుంబాలు.నందవరం మండలం నాగలదిన్నె గ్రామం నుండి ఎస్సీ నాయకులు బి. సుదర్శనం, పౌలు, ఎల్లప్ప తో పాటు 22 కుటుంబాలు, అలాగే మైనార్టీ నాయకులు నిషా, రమ్మద్, మంచూర్ మహమ్మద్, రియాజ్ తో పాటు 21 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

**వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**




**ఎమ్మిగనూరు, జులై 24(ప్రజా జ్యోతి ):**నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేట్ కార్పెట్ విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ వెళ్లి వామపక్ష విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్లో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘం నాయకులు గఫూర్,రాము, నరసింహారెడ్డి, సురేష్, రాజీవ్, విజయ్, ఉదయ్,శేఖర్ వారు మాట్లాడుతూ 2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్ష పేపర్లు లీకేజీ అయ్యాయి. నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ కి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని గత నెల రోజులుగా ఆందోళన దేశ వ్యాప్తంగా జరుగుతున్న, ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర 21 రోజులుగా సోనం వాంగు చుక్ ఆమరణ దీక్ష చేపట్టారని కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు అక్రమంగా అరెస్టు చేసి హాస్పటల్ కు తరలించడం జరిగింది. అయినా ఆమరణ దీక్ష కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా మొన్న లక్షలాది మంది విద్యార్థులు శాంతియుతంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ విద్య వ్యవస్థను పరిరక్షించడం కోసం కదం తొక్కారు కానీ వేలాది మంది విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసులతో లాఠీఛార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగం చేయడం అక్రమ అరెస్టులకు పాల్పడిన మోడీ ప్రభుత్వం అలా వ్యవహరించడం హేయమైన చర్య అని అన్నారు. దేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు కావాలని నీట్ పరీక్ష విధానం రద్దుచేసి రాష్ట్రాల వారిగా మెడికల్ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, నీట్ తదితర పరీక్ష పత్రాల లీకేజ్ పై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని. ఈ కార్యక్రమంలో. వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రతాప్, సమీర్, హరి,మల్లి,వలి,వినయ్, ,సలాం,చిన్న చరణ్,శివ,వినయ్,హర్ష వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నంది రైతు సమైక్య నూతన కార్యాలయాన్ని పున ప్రారంభించిన వైసిపి నాయకులు నంది రైతు సంఘం నాయకులు



**నంద్యాల:జులై,=24 ప్రజాజ్యోతి** నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శిల్పా సహకార్ మూసివేతపై తీవ్ర ఆగ్రహం!మంత్రి ఫరూక్‌పై విమర్శల బాణాలు.. రోడ్ల వెడల్పు నష్టపరిహారంలో స్వార్థపూరిత నిర్ణయాలని ఆరోపణ. నంద్యాల రాజకీయం మరోసారి వేడెక్కింది. ఇటీవల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 'శిల్పా సహకార్ సూపర్ మార్కెట్'ను కూటమి నేతలు ఉద్దేశపూర్వకంగా ఖాళీ చేయించడంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శిల్పా సహకార్ ఉద్యోగుల గురించి కూటమి నేతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి ఉపాధి బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. స్థానిక కూటమి నాయకులు అపద్దపు వాగ్దానాలు మానుకుని, తమ స్వంత కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని హితవు పలికారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వం మరియు స్థానిక నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నడుస్తున్న శిల్పా సహకార్ సూపర్ మార్కెట్‌ను పట్టుబట్టి మూసివేయించారని ఆరోపించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...సూపర్ మార్కెట్ మూసివేత వల్ల 40 కుటుంబాలు ఉపాధి కోల్పోవడం బాధాకరమని, అయితే ఆ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే బాధ్యత పూర్తిగా శిల్పా కుటుంబానిదేనని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు ఇస్తామంటూ కూటమి నేతలు మోసపు వాగ్దానాలు చేస్తూ రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు.నంద్యాల పట్టణంలో మంత్రి ఫరూక్‌లాగా శిల్పా కుటుంబానికి భూములు, స్థలాలు లేవని విమర్శించారు. శిథిలావస్థలో ఉన్న టెక్కె వ్యవసాయ మార్కెట్ దుకాణాలను తమ సొంత నిధులతో మరమ్మతు చేయించి, అక్కడే శిల్పా సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. రోడ్ల వెడల్పు నష్టపరిహారం చెల్లింపులో అధికారంలో ఉన్నవారు స్వార్థంగా వ్యవహరించారని ఆరోపించారు. ఒకవైపు ఒక రేటు, మరోవైపు వేరొక రేటు నిర్ణయించారని, దీనివల్ల ఎక్కువ లబ్ధి మంత్రి ఫరూక్‌కే చేకూరిందన్నది వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. రోడ్ల నిర్మాణానికి స్థలాలు ఇచ్చిన వారిలో కేవలం మంత్రి ఫరూక్ మాత్రమే లేరని, అనేకమంది ప్రజలు ఉన్నారని తెలిపారు. కడప, కర్నూలు రహదారుల అనుసంధానం కోసం శిల్పా కుటుంబానికి చెందిన 6 ఎకరాల స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మార్కెట్ యార్డ్‌లో 40 ఉద్యోగాలు ఉన్నాయని చెబుతున్న కూటమి నేతలు, ఆ ఉద్యోగాలను వెంటనే తమ సొంత కూటమి కార్యకర్తలకు కేటాయించి అధికారికంగా ప్రకటించాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పీ పీ నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు బెక్కెం రామసుబ్బారెడ్డి, రాష్ట్ర సిఐసి మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, నంది రైతు సమైక్య సభ్యులు కొండ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి వైసిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా కమిటీ సభ్యులు హరిగ్రీవాచార్యులు మరియు రైతు సంఘం నాయకులు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## పాతపట్నం లో ప్రజా దర్బార్ .

**ఎమ్మెల్యే ఎంజీఆర్.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా దర్బార్ లో,26 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



# గొల్లప్రోలులో 'మెగా పీటీఎం 4.0'కు విశేష స్పందన

: ప్రభుత్వ విద్యా సంస్థలను విస్తృతంగా సందర్శించిన టీడీపీ పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు!

పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటిన సుబ్బారావువిద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యత స్వయంగా పరిశీలన

ప్రాథమిక పాఠశాల నుండి ప్రభుత్వ కళాశాల వరకు విస్తృత పర్యటనవిద్యా ప్రమాణాలు, వసతులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చలు










**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు లో శుక్రవారం నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, తల్లిదండ్రుల విశేష స్పందన నడుమ ఘనంగా జరిగింది. ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ విద్యా యజ్ఞంలో భాగంగా.. తెలుగుదేశం పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని ప్రాథమిక పాఠశాలల నుండి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల వరకు ఆయన విస్తృతంగా పర్యటించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు.

**ఈ. బి. సి కాలనీ పాఠశాలలో పర్యావరణ పిలుపు -- మొక్కలు నాటడం**

గుండ్ర సుబ్బారావు తన పర్యటనను గొల్లప్రోలులోని ఏబీసీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (నెంబర్ 1 స్కూల్) నుండి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పీటీఎం సమావేశంలో పాల్గొన్న ఆయన, చిన్ననాటి నుండే పిల్లలకు మంచి క్రమశిక్షణ, నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిస్తూ.. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన స్వయంగా మొక్కలు నాటారు. పచ్చదనాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు.

**గర్ల్స్, బాయ్స్ హైస్కూళ్ల సందర్శన -- విద్యా ప్రమాణాలపై చర్చ**

అక్కడి నుండి ఆయన నేరుగా స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌కు, ఆ తర్వాత బాయ్స్ హైస్కూల్‌కు వెళ్లి మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హైస్కూల్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, రాబోయే పరీక్షల్లో వారు సాధించాల్సిన ప్రగతిపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో సుదీర్ఘంగా చర్చించారు. , మౌలిక వసతుల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా రాణించాలని ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజన నాణ్యత స్వయంగా పరిశీలన**

ఈ పర్యటనలో భాగంగా గుండ్ర సుబ్బారావు విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. తాము సందర్శించిన మూడు పాఠశాలల్లో (ఏబీసీ కాలనీ స్కూల్, గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్) విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వంట గదులను, భోజన పదార్థాలను చూసి, నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో ఎలాంటి రాజీ పడకూడదని, శుచీశుభ్రత పాటించాలని వంట సిబ్బందికి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

**రంగప్ప చెరువు ప్రభుత్వ కళాశాలలో పర్యటన -- వసతులపై సమీక్ష**

పాఠశాలల సందర్శన పూర్తి చేసుకున్న అనంతరం గుండ్ర సుబ్బారావు గొల్లప్రోలు రంగప్ప చెరువు సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడి అక్కడ ఉన్న విద్యా వసతులు, తరగతి గదుల కొరత, తాగునీరు తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించే ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా శ్రమించాలి: గుండ్ర సుబ్బారావు**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేతులు కలపాలని గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత అర్హతలు, దశాబ్దాల అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని కొనియాడారు. కార్పొరేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూసి ఆర్థికంగా నష్టపోవద్దని, తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపి ఈ ఉచిత, నాణ్యమైన విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య నిరంతరం 'పేరెంట్స్ టీచర్స్ మీటింగ్' సమావేశాలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. "ఇలాంటి సమావేశాల ద్వారా విద్యార్థుల చదువుల్లో ఉన్న లోపాలను, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించి సవరించుకునే అవకాశం కలుగుతుంది. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉందో, తల్లిదండ్రుల బాధ్యత కూడా అంతే ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

**విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రగతికి, పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని గుండ్ర సుబ్బారావు స్పష్టం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, డిజిటల్ తరగతులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఏజెన్సీలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ బాబు, పర్యటన గిరిజనులకు భరోసా!..

తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయుడిగా మారిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు!..

గోదావరి ప్రమాద బాధితులతో మంత్రి లోకేష్ బాబు అల్పాహారం!..

5,00000/- లక్షల రూపాయల సాయం ప్రస్తావన!..












**రంపచోడవరం/ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి)**ఏజెన్సీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ బాబు శుక్రవారం రంపచోడవరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.గిరిజన ప్రాంతాల్లో విద్య,సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన వారు,ప్రజలతో మమేకమై ప్రభుత్వ కార్యక్రమాల అమలుపైఆరాతీశారు.ఉపాధ్యాయుడిగా మారిన ముఖ్యమంత్రి రంపచోడవరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. తరగతి,గదిలోకి వెళ్లి డిజిటల్ బోధనా ఫలకంపై విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. విద్యార్థుల ప్రతిభ,హాజరు వివరాలను పరిశీలించి, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని చెప్పారు. 'తల్లికి వందనం' పథకం, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు, 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమంపై పలు కీలక ప్రకటనలు చేశారు. బాధిత కుటుంబాలకు లోకేష్ ఆత్మీయ భరోసాఇటీవల ఎటపాక మండలం గొల్లగూడెం సమీపంలోని గోదావరి నదిలో జరిగిన పడవ ప్రమాదంలో మృతి చెందిన ఆదివాసీ కుటుంబాలను మంత్రి నారా లోకేష్ రంపచోడవరంలో పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో పక్కనే కూర్చొనివారి కష్టసుఖాలు తెలుసుకున్నారు.అనంతరం వారితో కలిసి అల్పాహారం చేసి ఆత్మీయంగా ధైర్యం చెప్పారు."మీ కుటుంబాలకు ఏ కష్టమొచ్చినా నేనున్నాను. ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది" అని మంత్రి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఇప్పటికే 5,00000, లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తుచేస్తూ,మృతుల పిల్లల చదువు, కుటుంబాల భవిష్యత్ అవసరాలకు కూడా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.భావోద్వేగానికి గురైన కుటుంబాలు మంత్రి స్వయంగా వచ్చి తమతో కలిసి కూర్చొని అల్పాహారం చేయడం, తమబాధను పంచుకోవడం ఎన్నడూ మరిచిపోలేమని బాధిత కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందనే నమ్మకం కలిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని, సజ్జల రామకృష్ణా రెడ్డి ని కలిసిన మాజీ కౌన్సిలర్ పాండురంగ, రమేష్ గుప్తా

**గుంతకల్లు జూలై 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజక వర్గం సమన్వయకర్త వై. వెంకటరామిరెడ్డి సహకారం తో తాడేపల్లి లో వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ కో ఆర్డినేటర్ సజ్జల రామక్రిష్ణ రెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ కౌన్సిలర్ వాల్మీకి పాండురంగ, పార్టీ వాణిజ్య విభాగం నాయకుడు రమేష్ గుప్తా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుంది. కచ్చితంగా మనము అధికారంలో



వస్తాము అధికారం వచ్చినా నంతరం ప్రతి ఒక్క కార్యకర్తలకు న్యాయం చేస్తాం అలాగే వైవిఆర్ ఆరోగ్యం గురించి మాజీ సీఎం జగనన్న అడగడం జరిగింది. వైవిఆర్‌అన్న ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచ కాలపై దౌర్జన్యాలపై సమస్య లపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలి అని తెలియజేయడం జరిగింది.

## విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమం

: టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో చదువులో రాణించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ఆకాంక్షించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (ఎంటిపి 4.0) కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) మైనారిటీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభ్యాస ఫలితా లు, ప్రభుత్వ విద్యా కార్యక్ర మాలు, తల్లిదండ్రుల బాధ్యతలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసు కోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు హాజరై మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పాఠశాల--తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు. టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ క్లాస్‌లలో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడల్లో పాల్గొన్న విద్యా ర్థులకు కూడా పతకాలు, సర్టిఫికెట్లు అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయు లు, వాల్మీకి కదిరప్ప, కసాపురం రామన్న, పార్టీ మరియు కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రు లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామం ఎంతో ప్రాముఖ్యం

పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

విద్యతోనే అభివృద్ధి సాధ్యం: వైద్యాధికారిని శ్రీదేవి




**ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి):** పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర, భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యమని, గౌరీదేవిపేట వైద్యాధికారిని శ్రీదేవి అన్నారు. ఎటపాక మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ సందడిగా జరిగింది. ఇందులో భాగంగా నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గౌరీదేవిపేట, నెల్లిపాక, నందిగామ, పినపల్లి, గొల్లగూడెం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పీఎంసీ చైర్మన్ సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాద్యాపకుడు నాగుల్ మీరా ఆధ్వర్యంలో పీఎంసీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట పిహెచ్ సి వైద్యాధికారిని శ్రీదేవి పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లల చదువుతో పాటు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలన్నారు. భవిష్యత్తుపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ఒకరితో ఒకరు స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. తల్లిదండ్రులు, విద్యార్థులు, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు ఈబీసీ కాలనీ పాఠశాలలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ఈబీసీ కాలనీలోని పాఠశాల ప్రాంగణంలో స్మార్ట్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో యూత్ సభ్యులు, పాఠశాల సిబ్బంది కలిసి ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం ఆ మొక్కల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. స్మార్ట్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పేదలకు దుప్పట్ల పంపిణీ చేశామని, అలాగే ఇదే పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించామని గుర్తుచేశారు. సమాజ సేవే లక్ష్యంగా భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కల ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తించాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారానే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని వివరించారు.ఈ సేవా కార్యక్రమంలో స్మార్ట్ కాలనీ యూత్ ప్రతినిధులు తోట నూకరాజు, కొచ్చర్ల నాగభూషణం, పున్నం ప్రసన్నకుమార్, పంపన శ్రీనివాసులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లిపాక జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం



**ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా,ఎటపాక మండలం నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ పిల్లల విద్యా ప్రగతి, హాజరు, పరీక్షల ఫలితాలు, క్రమశిక్షణ, ఉన్నత విద్య పై అధ్యాపకులతో చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కె నాగుల్ మీరా మాట్లాడుతూ కళాశాలలో ఎటువంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకోని వస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటానని,మెగా పీటీఎం ద్వారా విద్యార్థుల అభ్యాస స్థాయిని తల్లిదండ్రులు తెలుసుకొని,వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కళాశాల విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల బోధనా విధానం,విద్యార్థుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి కళాశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆంగ్లం అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు,అధ్యాపకులు జనార్ధన్ రావు, బోటనీ అధ్యాపకులు రూప,తెలుగు అధ్యాపకులు కట్టా వెంకటరమణ, అర్ధశాస్త్రం అధ్యాపకులు కళ్యాణి, కేమిస్ట్రీ అధ్యాపకులు దుర్గా దేవి కామర్స్ అధ్యాపకులు కళ్యాణ్,జూవాలజీ అధ్యాపకులు భార్గవి సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 ఘన విజయం



**కూనవరం జులై 24 ప్రజా జ్యోతి** కూనవరం మండలంలోని ఎంపీపీఎస్ జిన్నెలగూడెం మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ (ఎంపీఎస్) కూనవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ ( మెగా పిటిఎం 4.0) అత్యంత ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో జరిగింది.జిన్నెలగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. కన్నారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చినార్కూరు పంచాయతీ మాజీ సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పాఠశాల ఆవరణను ఆదర్శంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు లోకజ్ఞానం, విలువలు, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించడం విద్య లక్ష్యమని వివరించారు.అదే విధంగా మోడల్ ప్రైమరీ స్కూల్ కూనవరంలో ప్రధానోపాధ్యాయురాలు వి. వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నందికొండ దుర్గా భవాని మాట్లాడుతూ పాఠశాల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సమిష్టి సహకారం అవసరమని తెలిపారు. విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం పథకం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి ప్రభుత్వ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఇరు పాఠశాలల్లో తల్లిదండ్రుల కోసం నిర్వహించిన వినోదాత్మక పోటీలు, బహుమతుల ప్రదానం, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొనడంతో మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ 4.0 విజయవంతంగా ముగిసింది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరిగేరి గ్రామంలో ఘనంగా 4.0 మెగా పేరెంట్స్ మీటింగ్



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు గ్రామ పెద్దలు రామలింగ, హోటల్ బసవ, గిడ్డయ్య అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కోసం పాఠశాలలో సమావేశానికి విచ్చేసిన అతిథులకు మరియు పోషకులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు చల్లుతూ స్వాగతం చేయడం అందరిని ఆకట్టుకుంది పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ మన స్కూల్ మండలంలోనే 10వ తరగతి ఉత్తీర్ణత పారం మొదటి స్థానంలో నిలబడడానికి ఉపాధ్యాయుల కృషి ముఖ్యమని ప్రతి ఏటా ఇలానే మంచి ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని కోరుతూ అందుకు వారికి కృతజ్ఞత తెలుపడం జరిగింది.పాఠశాలలో మౌలిక సదుపాయాల పరంగా అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయని, విద్యార్థులను పోషకులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ప్రోత్సహించి మీ పిల్లల భవిష్యత్తుకు మంచి భరోసా కల్పించి గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని యు.దివ్యభారతి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో మీ అందరి ముందు మాట్లాడే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను మన ప్రభుత్వ పాఠశాలలను ఎంతో అందంగా తీర్చిదిద్ది,ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మన పాఠశాల యాజమాన్యానికి ముందుగా నా ధన్యవాదాలు అని ఒక మొక్క మహా వృక్షం కావాలంటే దానికి మంచి నేల, నీరు ఎంత అవసరమో మేము మంచి పౌరులుగా ఎదగాలంటే మాకు ఉపాధ్యాయులు బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం అంతే అవసరం.మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలు మాలో ఎంతో మార్పును తీసుకువచ్చాయి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామలింగ, హోటల్ బసవ,గిడ్డయ్య, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో కీలకం





: జ్యోతుల శ్రీనివాస్

**దుర్గాడలో మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న గొల్లప్రోలు మండల జనసేన అధ్యక్షుడు**

**విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని పిలుపు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ కార్యక్రమం విద్యార్థుల విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించే వేదికగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొల్లప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక విద్యార్థి జీవితంలో పాఠశాల, కుటుంబం అనే రెండు వ్యవస్థలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర శ్రద్ధ చూపడంతో పాటు వారి చదువు, ప్రవర్తన, ఆసక్తులు, మానసిక పరిస్థితిని తెలుసుకుంటూ ఉపాధ్యాయులతో తరచూ సంప్రదింపులు జరపాలని సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు కూడా ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారికి వ్యక్తిగతంగా ప్రోత్సాహం అందిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచనలను కూడా పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి, మానవతా విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలు ప్రతి విద్యార్థిలో అలవడితేనే వారు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.

**"నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తు**

ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను వెలికితీసి సరైన అవకాశాలు కల్పించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అందరి బాధ్యత. పిల్లలను మార్కుల కోణంలో మాత్రమే కాకుండా వారి నైపుణ్యాలు, అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలి" అని జ్యోతుల శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన, విద్యార్థుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ యువత భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జ్యోతుల శ్రీనివాస్, వారి చదువు, లక్ష్యాలు, భవిష్యత్తు ఆశయాల గురించి తెలుసుకుని, ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌ను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్సాహంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 4.0 మర్రిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభకు ఘన సత్కారం





**పదవ తరగతి టాపర్లకు-- వారి తల్లిదండ్రులకు శాలువాలు, మొమెంటోలతో ఘన సన్మానం**

**కూనవరం జులై 24 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా, మర్రిగూడెం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్రిగూడెంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్--టీచర్స్ మీటింగ్ 4.0 ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఉదయం 9 గంటలకు విచ్చేసిన తల్లిదండ్రులకు స్కౌట్స్ విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తరగతి ఎగ్జిబిషన్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 'తల్లికి వందనం తండ్రికి వందనం' నిర్వహించగా, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం అందరూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, అనిల్ కుమార్, భవాని, సీత, శాంతి, కాళేశ్వరరావు, కామేశ్వరరావు, రాజులు, ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో ఘనంగా 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( 4.0)'.. విద్యార్థుల భవిష్యత్తుకు ఉమ్మడి కృషి అవసరం





బీజేపీ అధ్యక్షుడు చిట్టా మధు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.:గొల్లప్రోలు** పరిధిలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0)' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక బాలుర, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఎలిమెంటరీ పాఠశాలలు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ స్థానిక అధ్యక్షుడు చిట్టా మధు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పాఠశాలల ప్రాంగణాలు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులతో కిక్కిరిసిపోయాయి. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం, వారి సర్వతోముఖాభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా ఈ నాలుగో విడత మెగా పీటీఎంను నిర్వహించారు.

**ఇల్లే మొదటి పాఠశాల.. ఉపాధ్యాయులతో పారదర్శకత ముఖ్యం: చిట్టా మధు**

సమావేశంలో బీజేపీ నాయకుడు చిట్టా మధు మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఇల్లు, పాఠశాలల్లోనే పడుతుందని స్పష్టం చేశారు. "విద్య అనేది కేవలం తరగతి గదికే పరిమితం కాదు.. అది ఇల్లు నుంచి పాఠశాల వరకు నిరంతరం సాగే ఒక గొప్ప ప్రక్రియ. అందుకే విద్యార్థుల భవిష్యత్తు కోసం మనమందరం కలిసికట్టుగా, ఒకే తాటిపైకి వచ్చి కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బలమైన బంధం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులందరూ ఉపాధ్యాయులతో ఎటువంటి దాపరికం లేకుండా, అత్యంత నిష్పక్షపాతంగా, నిజాయితీగా మాట్లాడాలని సూచించారు. అప్పుడే విద్యార్థుల్లోని లోపాలను సవరించి, వారి సంపూర్ణ వికాసానికి, ప్రతిభను వెలికితీయడానికి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం, వారి ఆలోచనా విధానంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అభిప్రాయాలను పంచుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు.

**తరలివచ్చిన తల్లిదండ్రులు.. ఉత్సాహంగా సాగిన చర్చలు**

ఈ మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతీ విద్యార్థి ప్రగతి నివేదికను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల చదువు, క్రమశిక్షణ, పాఠ్యేతర అంశాల్లో వారి ప్రతిభపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు.

## కౌతాళంలో మెగా పేరెంట్స్,టీచర్ మీటింగ్ ముఖ్యఅతిథిగా చెన్న బసప్ప మరియు వెంకటపతి రాజు




**కౌతాళం,జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రంలోని ఎంపీపీ కన్నడ పాఠశాల మరియు జడ్పీ స్కూల్ కౌతాళం నిర్వహించిన మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ చైర్మన్ చెన్న బసప్ప, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యను,మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించి,వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెన్న బసప్ప హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,సంస్కృతి, క్రమశిక్షణలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాజబాబు, సోమన్న, మంజునాథ, లక్ష్మయ్య, రాజానందు,కురుబ వీరేష్,గొట్టయ్య,పుగ్గి నాగప్ప,కౌతాళం జనసేన నాయకుడు రామాంజనేయులు, ఎంఈఓ –2 శోభ రాణి,కౌతాళం పంచాయతీ సెక్రెటరీ యోగేశ్వర్ రెడ్డి, ఎంపీపీ కన్నడ పాఠశాల చైర్మన్ వెంకటలక్ష్మి,జడ్పీ స్కూల్ చైర్మన్ బసవరాజ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఈరన్న స్వామి వార్ల దేవస్థానాన్ని ఎవరైనా భంగం కలిగిస్తే సహించేది లేదు....డిప్యూటీ కమిషనర్ వాణి



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** మండలం లోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ (ఈరన్న) స్వామి వార్ల దేవస్థానాన్ని ఎవరైనా భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఆలయ డిప్యూటీ కమీషనర్,కార్య నిర్వహణ అధికారి కే.వాణి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమీషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి కే.వాణి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో ఈనెల 18 తేదీన దేవాలయం నందు సమన్వయ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశం నందు అన్యమతస్తులు పాల్గొనడం పై ఈనెల 20 తేదీన విరాట్ హిందుస్థాన్ సంఘం, హిందూ దేవాలయ పరిరక్షణ సమితి మరియు విశ్వహిందూ పరిషత్ ఆదోని వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు దేవస్థానము పాలకమండలి చైర్మన్ తో చర్చించి, పరిశీలించగా ఇందుకు కారుకులైన ప్రధాన అర్చకులు జె.ఈరప్ప ను విధులు నుండి తొలగించడమైనది అని తెలిపారు. అలాగే 9 మందికి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అందులో జే. మహాదేవప్ప,జే. మల్లయ్య ఉప ప్రధాన అర్చకులు మరియు ముఖ్య అర్చకులు జే.రమేష్,జి. మునీంద్ర కుమార్, సన్నాయి విద్వాస్, సి.రాముడు,తాళం విధ్వాస్,ఎస్. ఉమాశంకర్,డోలు విధ్వాస్, కే.వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు సి.కృష్ణవేణి, దేవాలయం ఇన్స్పెక్టర్లు వీరికి మెమొలు జారీ చేశామని వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో కీలక ఘట్టం



**5వ యూనిట్‌కు 270 టన్నుల రోటర్ విజయవంతంగా ఏర్పాటు**

**మోతుగూడెం జూలై 24 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా మోతుగూడెం మండలం పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో 5, 6 యూనిట్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం 5వ యూనిట్‌కు సంబంధించిన 270 టన్నుల భారీ రోటర్‌ను విజయవంతంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి విజయవాడ నుంచి వచ్చిన ఉన్నతాధికారులు విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు, రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ బాలకృష్ణ, చిన్న కామేశ్వరరావు పర్యవేక్షణలో ఈ ప్రతిష్ఠాత్మక పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. రోటర్ ఏర్పాటు విజయవంతంగా పూర్తి కావడంతో 5వ యూనిట్ పనుల్లో మరో కీలక మైలురాయి నమోదైంది. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. 6వ యూనిట్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## రాజానగర్ క్యాంప్ ఎస్ఎస్ ట్యాంక్ ను పరిశీలించిన ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని రాజా నగర్ క్యాంప్ లో ఉన్న ఎస్ఎస్ ట్యాంక్ వర్షాలు లేక ఎడారిగా మారిన విషయం అందరికీ తెలిసిందే.దీంతో కౌతాళం గ్రామ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తుంగభద్ర డ్యాం అధికారులు కాల్వ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.ప్రస్తుతం ఆ నీటిని ఎస్ఎస్ ట్యాంక్ కు ట్రాక్టర్ల ద్వారా మరియు మోటార్ల ద్వారా నింపడం జరుగుతోంది. ఈ నీటి నింపకం పనులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్న బసప్ప మరియు సుబ్రహ్మణ్యం రాజు పరిశీలించారు. ట్యాంక్ లో నీటి నిల్వ,నింపుతున్న విధానం గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎస్ ట్యాంక్ నింపి, కౌతాళం గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.రు.

# వచ్చేఏడాదికి గిరిజన ప్రాంత పాఠశాలలు అన్నింటికీ సొంత భవనాలు!

ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.10లక్షల మంది విద్యార్థులు!..
ప్రభుత్వ స్కూళ్లఎదుట నో అడ్మిషన్ బోర్డులు!..
రెండేళ్ల కష్టం ఫలించింది!..
చరిత్రలో తొలిసారి ప్రభుత్వ టెన్త్ ర్యాంకర్లతో యాడ్స్ ఇచ్చాం!..
రాష్ట్రభవిష్యత్తు కోసంఅందరం కలసికట్టుగా ముందుకు సాగుదాం!..
రంపచోడవరం మెగా పేరెంట్-టీచర్ మీట్ లో విద్య శాఖమంత్రి నారా లోకేష్ బాబు!..










**ఎటపాక,(రంపచోడవరం)జులై24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వచ్చే ఏడాది లోగా గిరిజన ప్రాంతాల్లో భవనాలులేని ప్రభుత్వస్కూళ్ల కు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం,పాడైన బిల్డింగులను బాగుచేస్తామని,విద్య,ఐ.టి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.శుక్రవారం,రంపచోడవరం గవర్నమెంట్ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,తో కలసి మంత్రి లోకేష్ బాబు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మనందరి రెండేళ్ల కృషి ఫలించింది.సుమారు 1.10లక్షల మంది విద్యార్థులు ఈఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వస్కూళ్లలో చేరారు.దీనికి కారణం ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులే,పిల్లల మంచిమార్కులే మనకు పబ్లిసిటీ. ఉపాధ్యాయులు, పిల్లలు,తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందునో అడ్మిషన్ బోర్డులు చూస్తున్నాం నేను నా నియోజకవర్గం మంగళగిరిలో పర్యటిస్తున్నప్పుడు ఒకతల్లి నాదగ్గరకి వచ్చింది.అన్నానా బిడ్డకి స్కూల్ లో సీట్ కావాలి అని అడిగింది.ఆసీట్ ప్రభుత్వ పాఠశాలలో కావాలని అడిగింది ఆతల్లి. నేనుఒక్క నిమిషం షాక్ అయ్యా.ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిడమర్రు స్కూలును పైలెట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేశాను. అదిసక్సెస్, అయితేనియోజకవర్గానికి ఒక స్కూల్ కట్టాలి అనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ పెరిగింది.ఉపాధ్యాయుల కఠోరశ్రమతో ప్రభుత్వ స్కూళ్లకు పూర్వవైభవం వస్తోంది.

**తల్లిదండ్రుల కలల సాకార వేదిక మెగా పి.టి.ఎం!..**

మన ఇంట్లో కొడుకు అయినా, కూతురు అయినా,మొదటిసారి పాఠశాలకు వెళ్లే రోజు ప్రతి తల్లిదండ్రి కళ్లలో ఆనందం ఉంటుంది.అదే సమయంలో ఒక చిన్నఆందోళన కూడా ఉంటుంది. నా బిడ్డ బాగా చదువుకోవాలిమంచి మనిషిగా ఎదగాలి,జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే ఆశ ప్రతి తల్లిదండ్రిలగుండెల్లో ఉంటుంది.ఆఆశను నమ్మకంగా,ఆకలను నిజంగా మార్చేవేదికే మన మెగా పీ.టీ.ఎం.ఈరోజురాష్ట్రవ్యాప్తం గా లక్షలాది మంది తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం చూస్తుంటే,ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంలా అనిపించడం లేదు,ఒక కుటుంబ వేడుకలాఉంది.నేనువిద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కి ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని మాట ఇచ్చాను. ఈరోజు ఆ హామీని నిలబెట్టుకునే ప్రయాణంలో మొదటి అడుగు పడింది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతి ఉపాధ్యాయుడికి,ప్రతి తల్లిదండ్రికి,ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

**త్యాగధనులు పుట్టిననేల రంపచోడవరం!..**

రంపచోడవరం వచ్చిన తరువాత కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ నేలలో వీరత్వం ఉందిత్యాగం ఉందిస్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు,నడిచిన గొప్ప నేల రంపచోడవరం. గిరిజనుల ఆత్మగౌరవ పోరాటానికి సాక్ష్యం ఈ గడ్డ.రంపచోడవరం అడవుల్లో అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు.ఆజ్యోతి దేశభక్తిగా మారింది.ఇక్కడికి వచ్చినప్పుడు పచ్చని అడవితల్లి స్వాగతం పలికింది. గిరిజనుల ఆత్మీయత మరిచిపోలేను.మెగా పీ.టీ.ఎం,మొదలు పెట్టినప్పుడు నుంచి ఒక్కోప్రాంతంలో జరుపుకుంటున్నాం.ఈమెగా పీ.టీ.ఎం,గిరిజన ప్రాంతం అయిన రంపచోడవరంలో జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను.

**కనిపించే దేవుళ్లు టీచర్లు, తల్లిదండ్రులు!..**

మనం దేవుడిని చూడకపోయినా ఉన్నాడని నమ్ముతాం. ఎందుకంటే ప్రేమ ఉన్నచోట దేవుడు ఉంటాడు, సేవఉన్నచోట దేవుడు ఉంటాడు,త్యాగం ఉన్నచోట దేవుడు ఉంటాడు.మన లైఫ్ లో అలాంటి దేవుళ్ళు ఇద్దరే ఉన్నారు.మన మొదటి దేవుళు తల్లిదండ్రులు,మన జీవితానికి దారి చూపించే దేవుళ్లు ఉపాధ్యాయులు.అందుకే ప్రతి మెగా పీ.టీ.ఎం.లో మనం ఒక అందమైన సంప్రదాయాన్ని ప్రారంభించాం. తల్లికి వందనం' ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు,మనకు జన్మనిచ్చిన తల్లికి,మన భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞత చెప్పడం, పిల్లలూఇప్పుడు మీఅందరినీ ఒకచిన్న కోరిక కోరుతున్నాను.మీఅమ్మగారి పాదాలకు నమస్కారం చేయండి. అమ్మకు నమస్కారం చేయడం అంటే,దేవుడికి నమస్కారం చేసినట్టే.అలాగే మీఉపాధ్యాయులను, మీతల్లిదండ్రులను, మీపెద్దలను ఎప్పుడూ గౌరవించండి.ఆ గౌరవమే మీ జీవితంలో గొప్పవిజయాలకు పునాది అవుతుంది. తల్లిఆశీస్సులు ఉంటే విజయానికి అడ్డు ఉండదు.గురువు ఆశీస్సులు ఉంటే భవిష్యత్తు బాగుంటుంది.

**టీచర్ వల్లే అబ్దుల్ కలాం ఉన్నతస్థానానికి!..**

డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం, చిన్నప్పుడు ఒక సాధారణ కుటుంబంలో పెరిగారు.తన జీవితంలో ఇద్దరు వ్యక్తులు నాకు గొప్ప బలం ఇచ్చారు.నాతల్లి నా గురువుని,అబ్దుల్ కలాం, చెప్పారు.తల్లి మంచి విలువలు నేర్పింది,గురువు పెద్ద కలలు కనడం నేర్పారు.ఒక రోజు ఆయన టీచర్ సుబ్రహ్మణ్య అయ్యర్ పక్షులుఎలా,ఎగురుతాయో పుస్తకంలో చెప్పిఆపలేదు. పిల్లలందరినీ సముద్ర తీరానికి తీసుకెళ్లి ప్రత్యక్షంగా చూపించారు. ఆ రోజు కలాం,మనసులో విమానాలపైఆసక్తి పుట్టింది.అదే ఆసక్తి ఆయనను ఏరోస్పేస్ ఇంజనీర్‌గా, క్షిపణి శాస్త్రవేత్తగా, చివరకు భారత రాష్ట్రపతిగా, తీర్చిదిద్దింది. ఒకమంచి ఉపాధ్యాయుడు ఒక పాఠాన్ని మాత్రమే చెప్పడు. జీవితానికి దిశచూపిస్తాడు.ఆఇద్దరూ లేకపోతే అబ్దుల్ కలాం,రాష్ట్రపతి కాలేకపోయేవారు.ప్రతిగొప్ప వ్యక్తి వెనుక ఒక గొప్పతల్లి,ఒక గొప్పగురువు ఉంటారు.

**నా భవిష్యత్తు మీ చేతుల్లోనే..!**

నేను విద్యా శాఖ మంత్రి అయిన రెండేళ్ల తరువాత మీరంతా నాకు ఒక కిక్ మూమెంట్ ఇచ్చారు. నేను మొదటి పీటీఎం రోజు చెప్పాను టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ వచ్చినప్పుడు 111, 222,333,ర్యాంక్స్ అన్నీ మావే అని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు యాడ్స్ ఇస్తాయి.అలాంటి రిజల్ట్స్ మేము సాధిస్తాం అటువంటి యాడ్ ఇస్తాంని.నా కోరిక మీరుతీర్చారు.ఈఏడాది వచ్చిన టెన్త్ అండ్ ఇంటర్ రిజల్ట్స్ లో మనపిల్లలు రికార్డులు బద్దలు కొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం చరిత్రలో మొదటిసారి టెన్త్ “అండ్”ఇంటర్ లో ర్యాంక్స్ సాధించిన పిల్లల ఫొటోలతో యాడ్స్ ఇచ్చాం. అందులో ముఖ్యమంత్రిగా ఫోటో లేదు,నా ఫోటో లేదు.ఇది నావిజయం కాదు,ఇది ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు విజయం.మన పిల్లల ఫోటోలను పేపర్,లో టి.విలో చూసినప్పుడు నాకు నిజంగాకిక్ వచ్చింది. మీరుబాగా చదివి మంచి మార్కులు సాధిస్తేనే నాకు ముఖ్యమంత్రి మంచి మార్కులు వేస్తారు.మీరు పరీక్ష తప్పితే ముఖ్యమంత్రి, నాకు మైనస్ మార్కులు వేస్తారు. మీమార్కులే,నా ప్రోగ్రెస్ రిపోర్ట్.నా ప్రోగ్రెస్ రిపోర్ట్ మాత్రం మీచేతిలో ఉంటుంది. నా భవిష్యత్తు మీచేతిలో ఉంది.

**మహిళలను అవమానిస్తే సహించేదిలేదు!..**

విలువలతో కూడిన విద్య అవసరం.అందుకే మనం చాగంటి కోటేశ్వరరావు గారిని అడ్వైజర్గానియమించుకున్నాం. ఆయన చెప్పిన ఒకమాట నాకుబలంగాగుర్తుండిపోయింది.తల్లికి చెప్పలేని పనిఏదీ చెయ్యొద్దు అన్నారు.వినడానికి చాలా సింపుల్ గా ఉంటుంది. కానీ అర్థం చేసుకుంటే అందులో చాలా పవర్ ఫుల్ మెసేజ్ ఉంది. ఆయన రాసిన విలువల పుస్తకాలు మనం విద్యార్థులకు అందిస్తున్నాం. ఈ సందర్భంగా మీకు ఒక ముఖ్యమైన విషయం చెబుతాను. మహిళలను గౌరవించడం మన ఇంటి నుండి మొదలవ్వాలి. ఇప్పటికీ కొంత మంది మహిళల్ని కించపరుస్తూ మాట్లాడతారు. అమ్మాయిలా ఏడవొద్దు, చీర కట్టుకున్నావా, గాజులు వేసుకున్నావా అని మహిళల్ని అవమానపరుస్తూ మాట్లాడతారు. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా వద్దు అని గట్టిగా చెప్పండి. మహిళల జోలికొస్తే లోకేష్ అన్న తోలు తీస్తాడు అని వార్నింగ్ ఇవ్వండి.

**చదువుకు దూరం కావద్దనే తల్లికి వందనం!..**

ఏబిడ్డా చదువుకి దూరం కాకూడదు అనేది మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆశయం. అందుకే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. 2025 లో 67.27 లక్షల మందికి 10,090 కోట్లు ఇచ్చాం. 2026 లో 67.47 లక్షల మందికి 10,120 కోట్లు ఇచ్చాం. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరు చదువుకోవాలి ఇంకొకరు పనికి వెళ్ళాలి అనేది గత ప్రభుత్వ విధానం. కానీ మనముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాత్రం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నారు. వెంటనే మేలుకోండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను త్రికరణశుద్ధితో పాటిస్తూ ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ “లీప్” కోసం కృషి చేస్తున్నాం.వన్ క్లాస్ వన్ టీచర్ మన బలం. సుమారుగా 10 వేల స్కూల్స్ లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం అమలు చేస్తున్నాం.

**విద్యాసంస్థల్లో నో పాలిటిక్స్!..**

స్కూల్ అండ్ కాలేజీల్లో నో పాలిటిక్స్.పుస్తకాల దగ్గర నుండి స్కూల్స్ వరకూ ఎక్కడ ముఖ్యమంత్రి, ఫోటో లేదు,నా ఫోటో లేదు. మెగా డిఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసాం. టీచర్ ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొచ్చాం. డొక్కా సీతమ్మ పేరుతో రీజియన్ బేస్డ్ మెనూతో మధ్యాహ్నభోజన పథకం అమలు చేస్తున్నాం. త్వరలోనే రాష్ట్రం మొత్తం స్మార్ట్ కిచెన్స్ ఏర్పాటు చేస్తాం.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్స్ అందిస్తున్నాం. స్టూడెంట్ ఓవర్ ఆల్ డెవలప్మెంట్ కోసం,శనివారం,”నో”బ్యాగ్ డే అమలు చేస్తున్నాం.పాసివ్ లెర్నింగ్ నుండి యాక్టివ్ లెర్నింగ్ కి మార్చడానికి క్లిక్కర్ మోడల్ తీసుకొచ్చాం.ఎఫ్.ఎల్.ఎన్, అమలు చేస్తున్నాం.లెర్నింగ్ అవుట్ కమ్ ఒక్కటే టార్గెట్ గా పెట్టుకున్నాం.లీప్ యాప్ తీసుకొచ్చాం.పాఠశాలల్లో ఎంత చదువు చెప్పినా ఇంటి దగ్గరకు వచ్చిన తరువాత తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. లీప్ యాప్ లో మొత్తం వివరాలు వస్తాయి. ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాం. పిల్లలకు మనం ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు...మంచి విద్య ఇవ్వాలి. పెద్ద పెద్ద భవనాలు కట్టకపోయినా పర్వాలేదు...పెద్ద కలలు కనడం నేర్పాలి. డబ్బు ఇవ్వకపోయినాపర్వాలేదు,ధైర్యం ఇవ్వాలి.ఎందుకంటే,ఆస్తి ఒక తరాన్ని మాత్రమే నిలబెడుతుంది. విద్య తరతరాలను నిలబెడుతుంది. మన పిల్లల భవిష్యత్తు కోసం,మన రాష్ట్ర భవిష్యత్తుకోసం,మనమందరం కలిసి ముందుకు సాగుదామని మంత్రి లోకేష్ అన్నారు.వివరించారు.

## సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 4.0 నిర్వహణ

**ముఖ్యఅతిథిగా హాజరైన గుమ్మనూరు నారాయణ స్వామి, డాక్టర్ పత్తి హిమబిందు**

**గుంతకల్లు జులై 24 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (ఎంటిపి 4.0) కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు మండల టీడీపీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు హాజరయ్యా రు. ముందుగా పాఠశాలలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభ్యాస ఫలితాలు, ప్రభుత్వ విద్యా కార్యక్ర మాలు, తల్లిదండ్రుల బాధ్యతలు తదితర అంశా లపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించా రు. అనంతరం గుమ్మనూరు నారాయణ స్వామి మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు --తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఎంఈఓలు మస్తాన్ రావు, సుబ్బరాయుడు ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గుడ్ ఫిట్టింగ్ ఆంజనేయు లు, 15వ వార్డు నాయకులు దబ్బర



నారాయణ, వాల్మీకి కదిరప్ప, కసాపురం రామన్న, పార్టీ మరియు కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తి కలిగినది విద్యకు మాత్రమే....జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం హాల్వి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ 4.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరియు ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్య వ్యవస్థలో అమలు చేస్తున్న విప్లవాత్మక మార్పులలో భాగంగా శుక్రవారం రోజున మెగా పేరెంట్స్ 4 సమావేశంలో భాగంగా మా మండలం నందు హాల్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ,నాణ్యమైన మిడ్ డే మీల్స్ దుస్తులు,పుస్తకాలు మరియు చదువును ఇస్తూ నేటి విద్య శాఖ మత్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని భావించి నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం ఆర్థికంగా చితిపోయిన వాటన్నిటిని పక్కన పెట్టి రాష్ట్ర భవిషత్తుకు పునాది నేటి యువత అని ఆలోచించి తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు 15వేల అర్థిక సహాయం చేసి విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని దీనిని గమనించాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల మీద ఉందని విద్యార్థులలో మార్పు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే ప్రభుత్వం లీప్ యాప్ ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణత గమనించాలని ఇటు ఉపాధ్యాయులను తల్లిదండ్రులను సమన్వయం చేసే బృహత్తర కార్యక్రమమే ఈ మెగా 4.0 కార్యక్రమం అని తెలియజేస్తూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన శిఖరాలకు చేరి తమ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మా గ్రామానికి ఖ్యాతి తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమములో శ్రీ మహంతేశ్వర స్వాములు,గ్రామ మాజీ సర్పంచ్ లక్కే గోవిందు,హాల్వి గ్రామ పంచాయతీ సర్పంచ్, కురువ నగేష్, సోము,హనుమంతు రంగస్వామి, మహంతేశ్, సోమేష్, గోవిందు,మొదలగు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర నీరును పరిశీలిస్తున్న సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం జూలై 24 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఎస్ఎస్ ట్యాంకులను శుభ్రం పరిచి నీటిని వదలడం జరిగింది చెరువు నుండి నీరు సరఫరా జరుగుతున్న సందర్భంగా ట్యాంకులు దగ్గర పోయి నీటిని ఫిల్టర్ వస్తున్నాయో లేదో చెక్ చేసి ప్రజల వద్ద నీటి సమస్యలను పరిష్కార దిశగా మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్, తదితరులు పాల్గొన్నారు.

## రాజానగర్ క్యాంప్ ఎస్ఎస్ ట్యాంక్ ను పరిశీలించిన ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని రాజా నగర్ క్యాంప్ లో ఉన్న ఎస్ఎస్ ట్యాంక్ వర్షాలు లేక ఎడారిగా మారిన విషయం అందరికీ తెలిసిందే.దీంతో కౌతాళం గ్రామ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తుంగభద్ర డ్యాం అధికారులు కాల్వ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.ప్రస్తుతం ఆ నీటిని ఎస్ఎస్ ట్యాంక్ కు ట్రాక్టర్ల ద్వారా మరియు మోటార్ల ద్వారా నింపడం జరుగుతోంది.ఈ నీటి నింపకం పనులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్న బసప్ప మరియు సుబ్రహ్మణ్యం రాజు పరిశీలించారు. ట్యాంక్‌లో నీటి నిల్వ,నింపుతున్న విధానం గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎస్ ట్యాంక్ నింపి, కౌతాళం గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0తో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు
- తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మధ్య సమన్వయం పెంచే దిశగా చర్యలు
- విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం
- జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం లోలుగు గ్రామంలో జెడ్పీ హై స్కూల్ లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0 ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోలుగు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మధ్య మరింత సమన్వయం పెంచి విద్యా నాణ్యతను పెరుగుపరచడమే మెగా పేరెంట్ టీచర్ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్ అని బలంగా నమ్మిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ విద్యా సంస్కరణకు ప్రజలు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఏలేశ్వరం పట్టణ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా మెగా పీటీఎం 4.0

### ముఖ్య అతిథులుగా బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి





**కాకినాడ జిల్లా జూలై 24( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలు,కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పీటీఎం 4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ,ఆరోగ్యం తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ఆటల పోటీల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు, విద్యా ప్రమాణాల పెంపుపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల మధ్య చర్చలు జరుగుతున్నాయని,విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని తెలిపారు.విద్యార్థులు పోటీ తత్వంతో చదువుతూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఎంఈఓ--2 వరలక్ష్మి,వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్య, నాయకులు మామిడి లలిత,కోణాల వెంకట రమణ,రుచి రమేష్,సామంతుల గోపి,పెంద్ర శ్రీను,రాయుడు చిన్న,శంఖాని బాబ్జి, కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టి కృషితోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది

తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ :-మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడివప్ప గౌడ్...

:-మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశానికి హాజరైన అడివప్ప గౌడ్ ను ఘన స్వాగతం పలికిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు...

:-రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు నాయకత్వంలో విద్యారంగానికి పెద్దపీట...,

:-విద్యార్థులకు బట్టలు,బ్యాగ్, పుస్తకాలను అందజేసిన అడివప్ప గౌడ్ ....





**కౌతాళం,జులై 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో శుక్రవారం రోజున జరిగిన పేరెంట్స్ - టీచర్స్ సమావేశం కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అడివప్ప గౌడ్ ను ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగా నికి స్వర్ణ యుగం మొదలైందని అన్నారు.చదువు బిడ్డల భవిష్యత్తును వెలుగుపరచే దీపంలా మారాలనే లక్ష్యంతో చంద్రబాబు తీసుకుంటున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పథకం ఎంతో దిశాని ర్దేశకంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధి,ప్రతిభ, యువత పై ఉన్న నమ్మకం రాష్ట్రం మొత్తం గర్వపడే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఆయన ప్రోత్సాహంతో పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు, డిజిటల్ తరగతులు, మోడల్ ల్యాబ్‌లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నారా లోకేష్ యువశక్తి కలిసినప్పుడు విద్యారంగం ఎంతటి విప్లవాత్మక మార్పులు సాధిస్తుందో మనం ఇప్పుడు చూస్తు న్నామని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్ఠ కృషితో విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతుందని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ అన్నారు. అనంతరం అడివప్ప గౌడ్ చేతులు మీదుగా విద్యా ర్థులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాలు,దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు ఆదిబసవరాజు గౌడ,మూకన్న, నరస న్న,మారేశా మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక చొరవతో పాఠశాలలో తాగునీటి సమస్య త్వరలో పరిష్కారం





**కంబదూరు జూలై 24:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ అధ్యక్షతన ఘనంగా మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ తలారి ఎర్రి స్వామి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, సమస్కారం వంటి సద్గుణాలను అలవర్చుకోవాలని తెలిపారు. మనిషి చూపుకు రెండు కళ్ళు ఎంత ముఖ్యమో, మానవ జీవితానికి విద్య, ఆరోగ్యం అంతే ముఖ్యమన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు విద్యనఅభ్యసిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో రెండు శుద్ధ జల యంత్రాలు ఉండగా కరెంట్ లో వోల్టేజ్ ప్రభావంతో విద్యార్థులు త్రాగునీరు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ డిపి ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని వారు తెలిపారు. ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మన్ చంద్రకళ, వైస్ చైర్మన్ మహబూబ్ బాషా, ఆ పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి రాజు, చనమల్లప్ప, పి డి లలితమ్మ, అప్సర్, మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0

- విద్యార్థుల భవిష్యత్ కు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయం అవసరం
- నాణ్యమైన విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**విద్యార్థుల సమగ్రాభివృద్దే ప్రధాన ధ్యేయమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏం వాగ్దేవి ఆధ్వర్యంలో ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు విశేషంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు సుమారుగా 300 మంది హాజరై తమ పిల్లల విద్యా ప్రగతి , అభ్యసన స్థాయి ,హాజరు ,ప్రవర్తన , ప్రతిభ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో ముఖాముఖి చర్చించి విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. క్రమ శిక్షణ , నైతిక విలువలు నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ నిర్మితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేయించిన ఆరుగురు తల్లిదండ్రులను ప్రత్యేకంగా సత్కరించి బహుమతులు అందజేశారు .వీటితో పాటు ఇదే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డి ఉదయ్ కుమార్ తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం ప్రభుత్వ విద్యపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలవడంతో ఆయనను కూడా ప్రత్యేకంగా అభినందించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వాసుదేవ రావు మండల విద్యాశాఖ అధికారులు ఎం వాగ్దేవి పట్నాన రాజారావు



,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,ఏ.ఏం.సి చైర్మెన్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0తో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు
- తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మధ్య సమన్వయం పెంచే దిశగా చర్యలు
- విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం
- జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం లోలుగు గ్రామంలో జెడ్పీ హై స్కూల్ లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0 ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోలుగు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య మరింత సమన్వయం పెంచి విద్యా నాణ్యతను పెరుగుపరచడమే మెగా పేరెంట్ టీచర్ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్ అని బలంగా నమ్మిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ విద్యా సంస్కరణకు ప్రజలు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం







- తల్లికి వందనంతో ప్రతి తల్లికి భరోసా
- వెన్నెలవలస బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

**సరుబుజ్జిలి ప్రజాజ్యోతి న్యూస్:**ఆముదాలవలస నియోజకవర్గం లోని సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గ్రామంలో ఉన్న బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల (4.0) సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆముదాలవలస గౌరవ శాసనస భ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల పిల్లల చదువుకు అవసరమైన ఖర్చులను సులభంగా భరించే అవకాశం కలుగుతోందని చెప్పారు. విద్యను కొనసాగించే విషయంలో ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడు తోందని వివరించారు.తల్లికి వందనం పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ప్రతి కుటుంబంలో విద్య పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప కార్యక్రమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, చదువులో రాణించేందుకు తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే తొలి గురువులు తల్లిదండ్రులేనని, ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి అభ్యాస పురోగతిని తెలుసు కోవాలని కోరారు.గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టణ ప్రాంతాల విద్యార్థులతో సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.అదేవిధంగా విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, పోటీ ప్రపంచంలో ప్రతిభను చాటుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదిం చవచ్చని, ప్రతి విద్యార్థి తన ప్రతిభను వెలికితీసి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాల నిర్వహించే ప్రతి పేరెంట్--టీచర్ సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత పెంపొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహం, భోజనశాల, తాగునీటి సదుపాయం, పరిశు భ్రత, ఇతర మౌలిక వసతులను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు అధికారులకు పలు సూచనలు చేశారు.విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసి, అవసరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి, పరీక్షల ఫలితాలు, పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు సంబంధించిన సందేహాలు, సమస్యలు, సూచనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సంస్కరణలు, తల్లికి వందనం వంటి సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మరియు విద్యాశాఖ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయమే విద్యార్థుల విజయానికి బాట





## హోళగుంద జెడ్ పి ఉన్నత పాఠశాలలో ఘనంగా 'మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0

**హోళగుంద,జూలై 24, ప్రజా జ్యోతి న్యూస్ -** విద్యార్థుల సమగ్ర వికాసం, ఉజ్వల భవిష్యత్తు కేవలం చదువుతోనే కాకుండా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల పరస్పర సమన్వయం ద్వారానే సాధ్యమవుతుందని వక్తలు స్పష్టం చేశారు. శుక్రవారం హోళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'మెగా పేరెంట్స్ మీటింగ్ -- 4.0' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పాఠశాల కమిటీ చైర్మన్ ద్వారకనాథ్, గ్రామ పెద్దలు శివన్న గౌడ్, మిక్కిలినేని శ్రీనివాసులు, పంపాపతి, శాలి.షబ్బీర్, దిడ్డి వెంకటేష్, ముల్ల మోయిన్, ఈరప్ప, వీరన్న గౌడ్, ప్రసాద్, అబ్దుల్ రహిమాన్, మల్లికార్జున, జాకీర్, వరాల వీరేష్, అశోక్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**విద్యా పురోగతి -- సమగ్ర పర్యవేక్షణ:**

విద్యార్థుల చదువులో ప్రతిభ, క్రమశిక్షణ, రోజువారీ హాజరు శాతం పెంచడం మరియు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంపై విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వ పథకాల వినియోగం ప్రభుత్వం పాఠశాల ద్వారా అందిస్తున్న రకరకాల సంక్షేమ పథకాలు, కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు పూర్తిస్థాయిలో ఎలా వినియోగించుకోవాలో తల్లిదండ్రులకు వివరంగా అందించారు.భాగస్వామ్యం బాధ్యత పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల బోధన ఎంత ముఖ్యమో, ఇంట్లో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే కీలకమని, పాఠశాలతో నిరంతరం అనుబంధాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చేతులు కలిపి ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు భారీ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంటనహాల్ పాఠశాల నందు మెగా పేరెంట్- టీచర్ 4. ఆత్మీయ సమావేశం....

:-ముఖ్య అతిథిగా బాధినేహాల్ జిల్లా సహకారం సంఘ బ్యాంక్ చైర్మన్
:-పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలు...
:-విద్యార్థులకు సంక్షేమంతో పాటు విద్య వ్యవస్థలో అనేక ప్రమాణాలకు నాంది పలికాం..
:-నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాభ్యాసంతో పాటు మంచి పౌష్టికాహారం అందిస్తుంది.



**కౌతాళం, జులై 24 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యారంగంలో మార్పులకు మెగా పేరెంట్స్- టీచర్స్ 4.0 ఆత్మీయ సమావేశంలో కోసిగి బాలుర- బాలికల పాఠశాల నందు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా పాఠశాల నందు రాష్ట్ర గీతాలాపన అనంతరం విద్యార్థుల నిర్వహించిన నృత్యాలు అలకరించి,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతి చదువుకునే విద్యార్థికి ఆర్థిక సహాయం కింద15వేల రూ" అందిస్తున్న తీరు,విద్యారంగంలో విద్య శాఖ మంత్రి లోకేష్ తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు,విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని డొక్కా సీతమ్మ పేరిట అందిస్తున్న మధ్యాహ్న భోజన మంచి ఆరోగ్యగా విద్యార్థులు ఉండాలని కోరడమైనది.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నంతగా ఎదగాలి

: రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్



**గుంతకల్లు జూలై 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, చిన్న వయసులోనే మంచి నడవడిక, పట్టుదల అలవర్చుకోవడం విజయానికి బాటలు వేస్తుందని గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ బాల ముని పాత కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం గుంతకల్లు మండలం పాతకొచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ బాలముని, ప్రధానోపాధ్యా యురాలు బి.శ్రీదేవి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు రవి మరియు తల్లిదండ్రులు హాజరైనారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణగా ఏ విధంగా ఉండాలి అని, మంచి సూచనలు పోలీస్ శాఖ వారు అందించడం జరిగింది. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశం యొక్క ప్రాము ఖ్యతను విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. సమావేశంలో వచ్చినటువంటి విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలో అమలవుతున్నటువంటి కార్యక్రమాలు వివరించడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులకి లీప్ ఏపిపి దీక్ష ఏపిపి గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం ఉపాధ్యా యులు ఉపాధ్యాయులు బోధన బోధన సిబ్బంది ఇతర పాల్గొనడం జరిగింది.

## కూనవరం జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ 4.0 ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతుల వర్షం

పూర్వ విద్యార్థుల నుంచి పాఠశాలకు ప్రింటర్ విరాళం
500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**కూనవరం జులై 24 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమం శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సిహెచ్. అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా పురోగతిని తరగతి ఉపాధ్యాయుల నుంచి తెలుసుకుని, వారి అభ్యాసంపై చర్చించారు. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు స్వయంగా ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున నగదు బహుమతులు అందించారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఒక్కొక్కరికి రూ. 500, సిహెచ్. కాంతారావు రూ. 5,000, విజయసాధన స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రూ. 5,116, కే. సురేష్ రూ. 3,000, కే. రవి రూ. 2,000 నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.అలాగే 2005--06 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు ఒక ప్రింటర్‌ను విరాళంగా అందించి తమ అనుబంధాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎండీఎం సిబ్బంది, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కరటం ప్రియ దర్శిని కుటుంబ సభ్యులకు సీఎం ఆర్ ఎఫ్ ఎల్వోసి లెటర్ అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**వేలేరుపాడు : జూలై 24 వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** తెల్లపల్లి గ్రామానికి చెందిన కరటం,వనతయ్య తన కూతురు అయిన ప్రియదర్శిని కి తీవ్ర జ్వరం రావడంతో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం కోసం వెళ్లగా పరిస్తితి విషమంగా ఉందని మీరు పెద్ద హాస్పిటల్ కి వెళ్ళాలి అని డాక్టర్ చెప్పగా విజయవాడ లోని అనురాగ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ లో జాయిన్ చేశారు. గత మూడు రోజులుగా డెంగ్యూ జ్వరం తో పోరాడుతూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధ పడుతున్న ప్రియదర్శిని, ఐసీయూ లో ఉండాలని రోజుకి సుమారు నలభై వేల రుపాయిలు ఖర్చు అవుతుందని ,మొత్తంగా సుమారు ఏడు లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్ లు చెప్పగా వనతయ్య జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ని ఆశ్రయించగా,సంజయ్ ఎమ్మెల్యే బాలరాజు తో మాట్లాడి ఎల్ ఓ సి లెటర్ను మంజూరు చేయించారు, శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే చేతుల మీదుగా వనతయ్య చెక్కు అందుకున్నారు. పాప ఆరోగ్యం కుదుట పడ్డాక పాపను తీసుకొని రావాలని,భయ పడాల్సిన అవసరం లేదని మేమశీతా ఉన్నామని,కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు పేదవాడు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పి పంపించారు, వనతయ్య మాట్లాడుతూ బాలరాజు దేవుడిలా ఆదుకున్నారు అని కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి, మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ కి ఎంతో ఋణపడి ఉంటామన్నారు.

# ఏలేశ్వరం పీఎం శ్రీ గురుకుల పాఠశాల కళాశాలలో మెగా పీటీఎం 4.0



**కాకినాడ జిల్లా జూలై 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) 4.0 కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ కె శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి),నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ,ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు క్రీడా పోటీల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు, విద్యా ప్రగతిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని పేర్కొన్న ఆయన,విద్యార్థులు పోటీ తత్వంతో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజువర్మ, ఎస్ఐ ఎన్ రామలింగేశ్వరరావు, ఎంఈఓ అబ్బాయి, శ్రీమతి వరలక్ష్మి, యూపీహెచ్‌సీ వైద్యాధి కారి డాక్టర్ సౌభాగ్య,శంఖాని బాబ్జీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం నవోదయలో హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీల ముగింపు

**--మూడు రోజుల పాటు ఉత్సాహంగా నిర్వహణ..**

**--జాతీయ స్థాయికి విజేత జట్లు**



**కాకినాడ జిల్లా జూలై 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో మూడు రోజుల పాటు నిర్వహించిన హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి.ఫైనల్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయని విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్‌శరత్‌చంద్ర కీర్తి తెలిపారు.గత రెండు రోజులుగా 60 లీగ్ మ్యాచ్‌లను నిర్వహించగా, కోలార్, రాయచూర్, కరీంనగర్, పోలవరం, పుదుచ్చేరి, చిక్కమంగళూరు, అలప్పి క్లస్టర్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి.జరిగిన ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో అండర్-14, అండర్-17 కేటగిరీల్లో కోలార్ క్లస్టర్ విజేతగా నిలవగా,అండర్-19 విభాగంలో కరీంనగర్ క్లస్టర్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.అండర్-14, అండర్-17 విభాగాల్లో పోలవరం క్లస్టర్, అండర్-19 విభాగంలో రాయచూర్ క్లస్టర్ రన్నర్స్‌గా నిలిచాయి.బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 కేటగిరీల్లో కోలార్ క్లస్టర్ విజేతగా నిలవగా, అండర్-19 విభాగంలో పుదుచ్చేరి క్లస్టర్ విజయం సాధించింది. బాలికల అండర్-17, అండర్-19 విభాగాల్లో చిక్కమంగళూరు క్లస్టర్, అండర్-14 విభాగంలో అలప్పి క్లస్టర్ రన్నర్స్‌గా నిలిచాయని పీఈటీ సీహెచ్ జనార్దన్ నాయుడు తెలిపారు.విజేత జట్లు ఆగస్టు 28న పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరఫున పాల్గొననున్నాయి. ముగింపు కార్యక్రమానికి ప్రముఖ లలిత రైస్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొన్నారు.విజేత క్రీడాకారులకు బహుమతులు అందజేసి, అతిథులను ఘనంగా సత్కరించారు. పోటీల నిర్వహణ విజయవంతం కావడంలో పీజీటీ ఇంగ్లీష్ సనపల సత్యనారాయణ, పీజీటీ మ్యాథ్స్ చక్రవర్తి, పీఈటీ అనూరాధ, పీజీటీ హిందీ రామారావు, ప్రేమలత, రాజ్యలక్ష్మి, ఎం లక్ష్మణరావు,కె విజయకుమార్, కె రామచంద్రుడు, బి శార్వాణి, మారుతి తదితరులు కీలక పాత్ర పోషించారు.

# విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం అవసరం






## : ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల:జూలై 24,(ప్రజా జ్యోతి)** విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బేతంచర్ల సమీపంలోని గోరుమానుకొండ ఏపీ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పాఠశాల విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే అభినందించారు. ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని విద్యా సదుపాయాలను పరిశీలించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియదాస్ , ఎంపీడీవో ఫజల్ రహిమాన్, ఎస్సై రమేష్ బాబు ,మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్నలక్ష్మి, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి , కౌన్సిలర్ రామాంజనేయులు, రాంగోపాల్, నేనావత్ రవీంద్ర నాయక్ వారాల రాముడు, లొడ్డ రామమద్దయ్య, రామనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా-పోల్నాటి భగవాన్

--ప్రత్తిపాడు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి అభినందనీయం

--చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్‌లకు కృతజ్ఞతలు..

-- టీడీపీ ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్

**కాకినాడ జిల్లా జూలై 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న “తల్లికి వందనం” పథకం విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమమని టీడీపీ ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాలపై విద్యాభారాన్ని తగ్గించి ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపడుతున్నారని కొనియాడారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.”తల్లికి వందనం” ద్వారా అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు.



ప్రతి అర్హ కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోల్నాటి భగవాన్ సూచించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

**- మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ**

**- తాడివలస లో ఘనంగా మెగా పెరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం 4.0 కార్యక్రమం స్థానిక మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా నాణ్యతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. నాణ్యమైన విద్యను అందించడం , తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ఉండి విద్యాపరంగా విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు గోపాల రావు , విద్యా కమిటీ చైర్మన్ అమ్మాజమ్మ , పాఠశాల సిబ్బంది , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎన్నికల పరిశీలకుడిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్సీపీ మండల నాయకులు



**ఎటపాక, జూలై 24 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన రంపచోడవరం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు కర్రీ పాపారాయుడును ఎటపాక మండల వైఎస్సార్సీపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతం, మండలంలోని రాజకీయ పరిస్థితులపై స్వల్పంగా చర్చించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి (ఎటపాక మండల సామాజిక మాధ్యమాల విభాగం అధ్యక్షుడు), మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సమాచార సాంకేతిక విభాగం అధ్యక్షుడు అన్నెం జయచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగొర్ల నరసింహారావు, మండల కార్యదర్శి ముక్కు కల్పన, ప్రచార విభాగం అధ్యక్షుడు ముత్తి బోయిన రాము, కన్నాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు చల్ల మణి, కాటిబోయిన నాగరాజు, ముక్కు శీను, నడిపింటి దుర్గాప్రసాద్, కొత్తపల్లి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ‘పిటిఎం’ ఓ మార్గదర్శకం

**టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున**



**హోళగుంద, జూలై 24, ప్రజా జ్యోతి న్యూస్ -** విద్యార్థుల ఉన్నతి, శ్రేయస్సును కాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్నారని టీడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున తెలిపారు.శుక్రవారం ఎల్లార్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ‘పిటిఎం-4’ సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, చదువుపై శ్రద్ధ పెరుగుతాయని ఎల్లార్తి మల్లికార్జున పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నూతన మార్పులు తీసుకువస్తూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. విద్యార్థుల పురోగతికి కృషి చేస్తున్న సమ్మేళనానికి విచ్చేసిన ఎల్లార్తి మల్లికార్జునను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

**--ముఖ్య అతిథులుగా కొమ్ముల కన్నబాబు,వెలుగుల నాని,అంబటి బుజ్జి**




**కాకినాడ జిల్లా జూలై 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ జాన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ప్రత్తిపాడు సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని, యువ నాయకులు అంబటి బుజ్జి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యా పురోగతి,హాజరు శాతం,విద్యార్థుల ప్రతిభ, పాఠశాలలో అందుతున్న విద్యా వసతులపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను వెలుగుల నాని అభినందించి రూ.2 వేల నగదు బహుమతిని అందించారు.విద్యార్థుల ఎన్ఎంఎంఎస్ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన మెటీరియల్ కోసం మదినే దొరబాబు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్,రావుల తాతాజీ,జెడ్డా రాజేంద్ర,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మాదే రాజేంద్రకుమార్, మిటీ సభ్యులు ముద్దు నాగమణి,అరుణ, సామ్యూల్,ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జీఓ 396 రద్దు చేయాలని ప్రత్తిపాడు దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

--ఐదో రోజుకు చేరిన నిరసన..

--వెలవెలబోతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



**కాకినాడ జిల్లా జూలై 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్ కార్యక్రమం ఐదో రోజుకు చేరింది.జీఓ నెంబర్ 396ను రద్దు చేయాలంటూ దస్తావేజు లేఖర్లు నిరవధిక నిరసన చేపట్టడంతో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్లు కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణల పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 396తో తమ ఉపాధికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పీపీపీ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల కుటుంబాలు ప్రభావితమవుతాయని పేర్కొన్నారు.ప్రైవేట్ రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా జరిగే ప్రతి దస్తావేజు లావాదేవీపై అదనంగా రూ.2 వేల రుసుము వసూలు చేసే అవకాశం ఉందని,దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని తెలిపారు.తక్షణమే జీఓ 396ను రద్దు చేయాలని,ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 31 వరకు పెన్‌డౌన్ కార్యక్రమం కొనసాగుతుందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు అత్తి ఉమా మహేశ్వరరావు,లేఖర్లు చిలకమర్తి వెంకటరమణ, మదినే వెంకన్న దొర, సింగిలిదేవి సత్యనారాయణ,పంచదార్ల రాంబాబు, బొబ్బర ప్రసాద్, అనిశెట్టి బెన్నయ్య దొర, నేతి వెంకటరమణ,శిడగం వెంకట రమణ,ఈర్లంక రాంబాబు, దొంగర రాంబాబు, సుంకర దుర్గ,వంగల సుందరి, లక్ష్మీరాయి దిడ్డి శ్రీనివాస్, కొమ్ములు ఆనంద్,బీమిరెడ్డి చంటి,దనేకుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ దోహదం-ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

--విద్యార్థులు పోటీ తత్వంతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి..

--పెద్దనాపల్లి మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో ఎంపీపీ బుజ్జి



**కాకినాడ జిల్లా జూలై 24(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్‌లో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విద్యార్థినీ,విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి క కార్యక్రమాలు,ఆటపాటలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి, నైపుణ్యాలు,అభివృద్ధిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు.విద్యార్థులను ఉత్తమ ప్రతిభావం తులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, (విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈఓ అబ్బాయి,నాయకులు బుద్ధ ఈ శ్వరరావు,సుంకర సత్యనారాయణ,కొప్పుల బాబ్జి,పాఠశాల ఉపాధ్యాయులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శుక్రవారం సందర్భంగా కులదేవతకు విశేష పూజలు..........

శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు.....



**చాగలమర్రి , జులై 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. ఉభయదారులుగా తలుపుల లక్ష్మీదేవి కుమారుడు తలుపుల సునీల్ కుమార్ ధర్మపత్ని సత్యావతి , కుమారులు వెంకట ఉజ్వల్ , ధనరాజు తలుపుల కుమార్ , కుటుంబసభ్యులు పాల్గొనారు.పూజ అనంతరం 300 మందికి పైగా భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్ , కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన జనసేన నేత రావు అక్షయ్: పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనే లక్ష్యం



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజక వర్గంలోని ప్రతి ప్రభుత్వ వ్యవస్థ అత్యంత నాణ్యంగా, పారదర్శకంగా ఉండాలన్న శాసనసభ్యులు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా యు. కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రావు అక్షయ్ మూలపేట గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని (హాస్టల్) శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా హాస్టల్‌లోని వసతులు, నిర్వహణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజనం, తాగునీరు, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.

### మెరుగైన వసతులే ధ్యేయం

:ఈ సందర్భంగా రావు అక్షయ్ మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే పేద విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన విద్య, వసతులు అందాలన్నదే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. హాస్టల్ నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అక్కడి సిబ్బందికి సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ సంస్థ నాణ్యమైన సేవలు అందించేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పపెంట, రాజుల తాతయ్యగారిపల్లె పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 24** సి.కె.దిన్నె మండలం ఇప్పపెంట, రాజుల తాతయ్యగారిపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సహకార బ్యాంకు చైర్మన్ గంధం మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు మంచి క్రమశిక్షణ, విలువలు అలవర్చుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పలకలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశ కార్యక్రమం ......




**చాగలమర్రి , జులై 24 ( ప్రజాజ్యోతి న్యూస్ );** చాగలమర్రి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్ సర్కార్ బడి ) నందు మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శేష శయన రెడ్డి, ముఖ్య అతిథులుగా టిడిపి ఎంఎస్ ఆన్సర్ భాష, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గుత్తి నర్సింహుడు, కొలిమి హుస్సేన్ వలి, మాబు షరీఫ్, మౌలాలి,హనీఫ్, రాజేంద్ర,రమేష్ తదితరులు పాల్గొన్నారు. తల్లికి వందనం, లీప్ యాప్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,పిల్లలకు కిట్ల పంపిణి మొదలైన అంశాల గురించి మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం శుభదిన భోజనం ను తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలలో ఉత్సాహంగా సాగిన తల్లిదండ్రుల సమావేశం.



**పాలకొల్లు/ పోడూరు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జూలై 24.** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు పాలకొల్లు, పోడూరు మండలాల పరిధిలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు అన్ని పాఠశాల లలో పండుగలా ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి. వేడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో జరిగిన సమావేశాలకు వచ్చిన తల్లిదండ్రులను, తెలుగుదేశం, బీజేపీ జనసేన నాయకులను విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానించారు. పాఠశాల ఆవరణలోని జాతీయ నాయకుల విగ్రహాలకు సరస్వతి దేవి విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులకు జరిపిన వివిధ పోటీలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులచే పాఠశాల లో తమకు కలుగ చేస్తున్న విద్యా సదుపాయాలను వివరించారు..కొందరు తల్లిదండ్రులు ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పై తమ ఆనందం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. తెలుగుదేశం బీజేపీ జనసేన నాయకులు విద్యార్థులు సాధించవలసిన ప్రగతి విద్యార్థులు పాటించవలసిన క్రమశిక్షణ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అంశాలపై ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో జరుగుతున్న విద్యా ప్రగతిని తెలిపారు. అనంతరం జరిగిన విందులో అతిధులందరూ పాల్గొన్నారు.

## జీవో నెం. 396ను వెంటనే రద్దు చేయాలి

రిజిస్ట్రేషన్ శాఖ సేవల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లి జూలై 24 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో జీవో నెం. 396 అమలు పేరుతో రిజిస్ట్రేషన్ సేవలను రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల (ఆర్ ఎస్ కె) ద్వారా నిర్వహించే విధానాన్ని ముందుకు తీసుకురావడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఏఐటీ యూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రిజిస్ట్రేషన్ శాఖ ప్రజల భూములు, ఇళ్లు, ఆస్తుల హక్కులకు సంబంధించిన అత్యంత కీలక ప్రభుత్వ శాఖ అని ఆయన పేర్కొన్నారు. ఈ శాఖలో ప్రభుత్వ బాధ్యతలను తగ్గించి ప్రైవేట్ సంస్థల పాత్రను పెంచే చర్యలు ప్రజా ప్రయోజనాలకు, ప్రభుత్వ వ్యవస్థకు అనుకూలం కాదని అన్నారు.ప్రభుత్వ సేవలను బలోపేతం చేయాలంటే ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడం, ఆధునిక సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

- విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కూటమి లక్ష్యం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకుండా తల్లి వందనం పథకంతో ఆర్థిక సహాయం

- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం అని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం న్యూ ఆర్.ఆర్.పేట 57వ డివిజన్ పరిధిలోని కేర్ అండ్ షేర్ ఎలిమెంటరీ స్కూల్ ,దేవినేని వెంకటరమణ హై స్కూల్ లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ విద్యా, విజ్ఞాన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించిన చైర్మన్ రమణారావు విద్యార్థులతో మమేకమై వారు రూపొందించిన ప్రాజెక్టులు, నమూనాలు, వాటి విశేషాలను అడిగి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. అనంతరం దేవినేని వెంకటరమణ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్మాణ దశలో ఉన్న భవనానికి అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని రమణారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. విద్యా రంగం బలోపేతమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఏ ఒక్క విద్యార్థి నాణ్యమైన విద్యకు దూరం కాకూడదని తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం



జమ చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని ప్రతీ కుటుంబంలో విద్య పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేర్ అండ్ షేర్ హెడ్ మాస్టర్ లత దేవినేని వెంకటరమణ మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ నాంచారయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,